Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 144 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 02-06-2025 పేజీలు :12 వెల

## నేడు రాష్ట్ర అవతరణోత్సవం

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ఏర్పాట్లు
- వేడుకలకు హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి
- ప్రత్యేకఆహ్వానితులుగా జపాన్ ప్రతినిధులు
- జిల్లా కేంద్రాల్లోఅభ్యుదయ రైతులకు నేడు విత్తన కిట్ల పంపిణీ
- జిపిఒలకు నియామక పత్రాల అందజేత



**హైదరాబాద్** రాష్ట్ర అవతరణ వేడుకలను ఈసారి (సోమవారం) పెద్దఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వేడుకల కు జపాన్‌కు చెందిన కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసాటకేచి తో పాటు ఆయన ప్రతినిధి బృందం ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జపాన్ పర్యటనమకు వెళ్లిన సందర్భంగా వారిని రాష్ట్ర ఆ వతరణ వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఇలా ఉండగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నది. జిల్లా కేంద్రాలలో నిర్వహించబోయే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ఆదర్శ రైతులకు విత్తన కిట్లను ప్రభుత్వం అందజేయనున్నది. అలాగే గ్రామ పాలనా అధికారులకు నియామక పత్రాలను అందజేయనున్నది. ఇందిరమ్మ ఇళ్లు, స్పాట్ రిజిస్ట్రేషన్స్ కార్యక్రమాలను కూడా నేటి నుంచే ప్రారంభించబోతున్నది. 'మిషన్ 26 డేస్ ' పేరిట కొత్త పథకాలను, కార్యక్రమాలను వేగవంతం చేయనున్నది. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 3వ తేది నుంచి రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చేపట్టబోతున్న కొత్త పథకాలు కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మంత్రులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం స్పీడప్ చేయనున్న కార్యక్రమాలపై మంత్రులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

## సంక్షేమంపై కసరత్తు



- పకడ్బందీగా రాజీవ్ యువ వికాసం ఏ ఒక్క
- అనర్హుడికి లబ్ధి చేకూరవద్దు ఇందిరమ్మ ఇళ్లు,
- రెవెన్యూ సదస్సులు, ఖరీఫ్ సాగు సన్నద్ధత తదితర అంశాలపై మంత్రుల నివేదికలు, చర్చ

**హైదరాబాద్ : ఈ నెల 5 న కేబినెట్ సమావేశం ని ర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రులతో జరిగిన సమా వేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం మూడు గంటల పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇం డ్లు, రెవెన్యూ సదస్సులు, ఖరీఫ్‌లో పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై స మావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు.**

అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధి దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.



## ఇక రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ బుకింగ్

- అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నేటి నుంచి అమలు
- ఐ సేవలు ఉపయోగించుకుంటాం :మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా ల్లో స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభం కానుంది. కృత్రిమ మేధ సేవలను ఉపయోగించుకుని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2 నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు

మిగతా 2లో

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన



2లో

- బిఆర్ఎస్ హయాంలోని తెలంగాణ సక్సెస్ స్టోరీని ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా వివరించిన కెటిఆర్
- లండన్ నుంచి అమెరికా డల్లాస్‌కి పయనం
- డల్లాస్‌లో కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు

## ఒకే నెలలో 3 నెలల రేషన్



2లో

## ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు.. 25 మంది మృతి



2



2లో

## తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం జరుగుతోంది: కవిత

## ముస్లిం ఓటు బ్యాంక్‌లపైనే ఆమె 'మమత'



2

# ఇక రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ బుకింగ్

సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని అమలుచేస్తుందన్నారు.అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు ఏఐ చాట్ బాట్, %-% మేధ, 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఏఐ చాట్బాట్ %-% మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్, డెవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామన్నారు.ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌గర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తో పాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఉదయం 10.30 నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చని, ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాల్లో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్‌తో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ -ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని, ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్

న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు.

ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది. భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించడం మేలని హితవు పలికారు. జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయాలు రక్షణ విషయంలో మన వైఫల్యాలను చాటుతున్నాయని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయాలలో దాపరికాలతో ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందని , ఈ విషయం కేంద్రం గుర్తించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం జరుగుతోంది: కవిత

హైదరాబాద్: వర్షాకాలంలో చేపట్టే ఎమర్జెన్సీ పనుల టెండర్లలో..కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. ఓ విదేశీ సంస్థకు చెందిన వాహనాలనే..పనులకు వినియోగించేలా నిబంధనలు రూపొందించారని మండిపడ్డారు. తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం జరుగుతోందని, టెండర్లను వెంటనే రద్దు చేసి, వార్డుల వారీగా టెండర్లు పిలవాలని కవిత డిమాండ్ చేశారు. తన శాఖలో జరుగుతోన్న అక్రమాలపై రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని కవిత పేర్కొన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు. ఆ సంస్థకు హైదరాబాద్ రెండు షోరూములు మాత్రమే ఉన్నాయి.. ఆ షోరూంలో నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు.. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూముల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా.. వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని, ఇప్పుడు తొమ్మిది జోన్ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు.

అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదన్నారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారని గుర్తుకు చేశారు.అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుందని సూచించారు.

# ఒకే నెలలో 3 నెలల రేషన్

హైదరాబాద్: రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గొడౌన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నాయి. వీటి కింద 2.85 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్దిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది.

ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది.జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు సుమారు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. మేరకు మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, అక్కడి నుంచి డీలర్లకు సన్న బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నది.ఇకపై మూడు నెలలకు కలిపి జూన్ నెల నుంచి ఒక్కొక్క లబ్దిదారుడికి 18



కిలోల సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు కోటా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారుమేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 619 రేషన్ దుకాణాల్లో జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి బియ్యాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు.

ఒక్కో దుకాణంలో 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసే సామర్థ్యం ఉందని, ప్రతి లబ్ధిదారుకు అందించే బాధ్యత తమదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందించేందుకు కార్యాచరణ చేపట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో 5,37,810 రేషన్ కార్డులు ఉండగా 18,65,353 మంది లబ్ధిదారులు ఉన్నారు.

# విచారణ కోసం వచ్చేస్తున్నా -ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు



%హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో %ూా%1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి స్వదేశానికి రాబోతున్నట్లుగా ప్రకటించారు.ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆయన ఈ నెల 5న విచారణకు హాజరుకాబోతున్నట్లుగా ఇవాళ ఉదయం కేసు ఇన్వెస్టిగషన్ టీమ్‌కు ముందస్తు సమాచారం అందజేశారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పూర్తిగా సహకరిస్తానని సుప్రీం కోర్టుకు ప్రభాకర్ రావు ఓ అండర్‌టేకింగ్ లెటర్‌ను కూడా మెయిల్ ద్వారా పంపారు.కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానంటూ మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు గతంలో తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కేసులో సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ మే2న తీర్పును వెలువరించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభాకర్ రావు సవాలు చేస్తూ మే 9న సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఫోన్ ట్యాంపింగ్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలేనని, చికిత్స నిమిత్తమే తాను అమెరికా వెళ్లినట్లుగా ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దేశానికి తిరిగి వస్తానని ఆయన ప్రభాకర్ రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది.కేసులో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయకూడదంటూ దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. అదేవిధంగా ఆయనకు వీలైనంత త్వరగా పాస్‌పోర్టు ఇవ్వాలని ఆదేశించింది.

## బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు డల్లాస్ ముస్తాబు : మహేష్ బిగాల



హైదరాబాద్ : అమెరికాలోని డల్లాస్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా జరిగే బారీ బహిరంగ సభ కు డల్లాస్ నగరం ముస్తాబైంది. బిఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనేందుకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని వివిధ నగరాల నుంచి తెలంగాణ వాదులు ఇప్పటికే డల్లాస్ చేరుకున్నారు. బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగంతో పాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, తానా, ఆటా సంస్థల ప్రతినిధులతో పాటు, సభకు ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేని తెలుగువాళ్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 2001 నుంచి 2014 దాకా కెసిఆర్ నాయకత్వంలో ఎన్ఆర్ఐలు తమ స్థాయిలో పోరాటంలో భాగస్వాములయ్యారు.తెలంగాణ రాష్ట్రం కోసం అమెరికాలో జరుగుతున్న పోరాటాలకు ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐలు ఉద్యమించారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూపిఎ ప్రభుత్వం, యూఎస్‌లో బిఆర్ఎస్ ఎన్ఆర్ఐలు టిడిఎఫ్, ప్రతినిధులతో కలిసి అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నాటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు అమెరికాలో పర్యటించిన సందర్భంలో తెలంగాణ వాదులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాల్గొనేందుకు యూఎస్ఏ వచ్చిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహా పలువురిని నిలదీసిన సందర్భాన్ని తెలంగాణ ఎన్ఆర్ఐ డల్లాస్ సభ నేపథ్యంగా గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కెసిఆర్ నాయకత్వంలో (%దీ=ా ం౹అశ్రీజవతీ యబఎఅశ్రీవవ ఎవశ్రీవఎతీఞఅశీఅం%) తెలంగాణ పురోభివృద్ధికి వడివడి అడుగులు, పదేండ్లు తెలంగాణ సాధించిన ప్రగతిని ఎన్ఆర్ఐలు నెమరువేసుకున్నారు. గత పది రోజులుగా బిఆర్ఎస్ ఎన్నారై యూఎస్ చైర్మన్ మహేశ్ తన్నీరు, ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల సహా యూఎస్‌లోని ఎన్ఆర్ఐ విఘాగానికి తోడు పార్టీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల సందర్భంగా తెలంగాణ వాదులు ప్రదర్శించిన ఉత్సాహం, ఆసక్తి డాక్టర్ పెప్పర్ ఎరినా సాక్షిగా తొణికిసలాడింది.అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ చేరుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు బిఆర్ఎస్ (ఎన్ఆర్ఐల) యూఎస్ఏ విభాగ ప్రతిని ధులు ఘన స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్య నాయకులు కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అమెరి కాలోని డల్లాస్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబురాలు అంగరంగం వైభవంగా జరుగుతున్నాయి. డల్లాస్‌లో డాక్టర్ పెప్పర్ ఎరినా ప్రాంగణం లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మహేష్ బిగాల మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డల్లాస్ చేరుకున్నారన్నారు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారన్నా రు. అమెరికాలో వివిధ రాష్ట్రాలలో ఉన్న తెలుగు వారందరూ డల్లాస్‌కి చేరుకున్నారు.అదే విధంగా డల్లాస్ లో ఉన్న తెలుగు వారు అమెరికా నుంచి వస్తున్న వారందరికీ ఆతిథ్యమిచ్చారు. కెసిఆర్ పాలనలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, అమలు చేసిన వినూత్న విధానాలతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో, కెటిఆర్ దూరదృష్టితో తెలం గాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలపగలదని గట్టి విశ్వాసం కనబర్చారు. ఈ రజతోత్స వం ఒక కొత్త ఉద్యమానికి నాంది పలకాలన్నారు. బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సమావేశం ఏర్పాట్లను ఎన్ఆర్ఐ కోఆ ర్డినేటర్ మహేశ్ బిగా ల, బిఆర్ఎస్ యుఎస్ఎ అడ్వైజరీ చైర్మన్ మహేశ్ తన్నీరు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పరిశీలించారు. అమెరికాలో నిర్వహించే రజతోత్సవ సభ బిఆర్ఎస్ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు.ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మంత్రులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం స్పీడప్ చేయనున్న కార్యక్రమాలపై మంత్రులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు యుకె పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయగాథను కెటిఆర్ అద్భుతంగా వినిపించారు. అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యుకెలో అడుగుపెట్టిన కెటిఆర్‌కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కెటిఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఎయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కెటిఆర్ ఆయనను పరామర్శించారు.మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్‌ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 28 తేదీన బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్‌లో సమావేశమైన కెటిఆర్, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. 30వ తారీఖున బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన కెటిఆర్,ఆర్థిక రంగాన్ని స్థిరమైన వృద్ధితో నడిపించడంలో ప్రపంచానికి తెలంగాణ ఎలా దిక్సూచీగా మారిందో అద్భుతంగా వివరించారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పిడిఎస్ఎల్ సంస్థ నాలెడ్జ్ సెంటర్‌ను వార్విక్ యూనివర్సిటీలో మే 31 నాడు కెటిఆర్ ప్రారంభించారు. యుకె పర్యటన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.యుకె పర్యటన ముగించుకొని అమెరికాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు కెటిఆర్ యుకె నుంచి అమెరికాలోని డల్లాస్‌కి బయలుదేరి వెళ్లారు. డాలస్‌కు చేరుకున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ యుఎస్ఎ విభాగం ప్రతినిధులతో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్యనాయకులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

## ముస్లిం ఓటు బ్యాంక్‌లపైనే ఆమె 'మమత'

కోల్‌కతా : మమత బెనర్జీ యధావిధిగా మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ఆపరేషన్ సిందూర్‌ను అదే పనిగా వ్యతిరేకిస్తున్నారని హెూం మంత్రి అమిత్ షా విమర్శించారు. దేశ భద్రత విషయం అయిన సిందూర్‌పై కూడా మమత తన వైఖరిని చాటుకుని దిగజారారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఇక్కడ బిజెపి నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బిజెపి ఏర్పాటు చేసిన ఈ సభలో వారికి కర్తవ్య బోధ చేశారు. మమత ఎప్పుడూ ముస్లిం ఓటు బ్యాంక్‌ల కోసం పాటుపడుతుంది. ఇందుకు ఎంతకైనా తెగిస్తుంది.ముర్షిదాబాద్‌లో ఇటీవలి ఘర్షణలు పూర్తిగా ఇక్కడి టిఎంసి రాష్ట్ర ప్రభుత్వ ప్రేరణతో సాగినవే అని ఆరోపించారు. వచ్చే ఏడాది ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి పూర్తి స్థాయిలో సమాయత్తం కావల్సి ఉంది. టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చూడాల్సి ఉంది. ఇందుకు పార్టీ వర్గాలు పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ బెంగాల్‌లో పర్యటించి వెళ్లారు. మమత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక్కడ ఎన్నికల్లో ఆపరేషన్ బెంగాల్ వంటిది జరగాల్సిందే అని వ్యాఖ్యానించి వెళ్లారు. ఆపరేషన్ సిందూర్‌పై మమతకు , కేంద్రానికి మధ్య తీవ్రస్థాయి వివాదం సాగుతోంది. మోడీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికే ఈ ఆపరేషన్‌కు దిగిందని, వాస్తవాలు కప్పిపుచ్చిందని మమత బెనర్జీ ఆరోపిస్తూ వచ్చారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు.. 25 మంది మృతి

ఈశాన్య రాష్ట్రాల్లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. కుండపోత వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడంతో దాదాపు 25 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. అస్సాం రాజధాని గౌహతిలో బురద కొండచరియలు విరిగిపడి అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు సహా ఐదుగురు మరణించారు. వరదల కారణంగా గోలాఘాట్‌లో ఇద్దరు, లఖింపూర్‌లో ఒకరు సహా మరో ముగ్గురు ప్రాణాలను కోల్పోయారు. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సంభవించిన భారీ వరదల్లో ఓ వాహనం కొట్టుకుపోవడంతో ఏడుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు.

సత్యమేవ జయతే

సోమవారం 02 జూన్ 2025

# మున్సిపల్ కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ మున్సిపల్ యూనియన్

నిరసనలు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా లో అనేక సంవత్సరాలుగా మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు గత 30ఏండ్లుగా ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నారు. నెలకు చాలీచాలని జీతాలు వస్తున్నవి. కిరాయి ఇండ్లలో రెంట్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్నా డబుల్ బెడ్రూం లను పూర్తి చేసి కార్మికుల అందరికీ ఇవ్వాలి. లేనిచో ప్రభుత్వ భూములు జిల్లాలో అనేకం ఉన్నవి. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 200గజాల చొప్పున స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రం, పని ప్రదేశంలో ఉదయం నిరసనలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ సీఐటీయూ అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ మహిపాల్,శంకర్ బుచ్చయ్య రాములు లక్ష్మి నర్సింలు దశరథ్ అనంతమ్మ జ్యోతి లక్ష్మమ్మ శంకర్ సంగమేష్ సామెల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం



సత్యమేవ జయతే - జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసుపత్రి-ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలను చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి అనంతరం కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్నవారికి అద్దాలు, మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, నాయకులు బిట్ల నరసయ్య, కూతురు శేఖర్, పరశురామ్ గౌడ్, %హీూ% ఆరిఫ్, ఏనుగుల రాజు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న కోడెలకు దరఖాస్తులు..



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల సమర్పించిన కోడెలను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆదివారం నుంచి కోడెలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇప్పటికే ప్రకటన విడుదల చేశారు. మొదటి విడతలో 300 కోడెలను చిన్నవాటిని పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్ కలిగి ఉన్న వాటిని రైతులకు అందజేస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు.

రైతులు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో అధికారులు సూచించిన %ష్ట్రజూం://తీుయిఖఅఖుంఅతీఎఅశ్రీశ్రీఖ్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.అఅ%/ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. రాజన్న ఆలయ గోశాలలో ప్రస్తుతం 1250 పైగా కోడెలు ఉండగా ఇకపై పకడ్బందీగా పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఇటీవల గోశాలలో కోడెలు మృతిచెందిన విషయం తెలిసిందే. శుక్ర, శనివారాల్లో 13 కోడెలు మృత్యువాతపడ్డాయి. ఈ నేపథ్యంలో తిప్పాపురంలోని గోశాలలో కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధచూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోడెలకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృత్యువాతపడినట్టు తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని, సరిపడా దాణా, పచ్చగడ్డి పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

## జూరాలకు తగ్గిన వరద

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జూరాలకు వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు గేట్లను మూసివేశారు. శనివారం 25,000 క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగగా, అవుట్ ఫ్లో 28,602గా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తికి 26,817, నెట్టెంపాడ్ కాల్వకు 1,500, జూరాల కుడికాల్వకు 240క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 9.657కాగా, ప్రస్తుతం 8.357 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.అయిజ, మే 31 : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. శనివారం ఇన్ఫ్లో 20,100 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 197 క్యూసెక్కులుగా నమోదైంది. గరిష్ఠ నీటిమట్టం1,633 అడుగులకు గానూ ప్రస్తుతం 1,594.46 అడుగుల నీటిమట్టం ఉండగా, 105.788 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి ప్రస్తుతం 15.61 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. అలాగే కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద చేరుతోంది. ఇన్ఫ్లో 4,329 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 4,329 క్యూసెక్కులు దిగువన ఉన్న సుంకేసుల బరాజ్కు చేరుతోంది. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.6 అడుగుల మేర నీటిమట్టం ఉన్నది.

# పోరాడి విజయం సాధించిన అంగన్ వాడి ఉద్యోగులకు జేజేలు..

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ జిఓ నెంబర్ 8 ని విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం వి ఆర్ ఎస్, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల ప్రకారం 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ ఉద్యోగులందరికీ వర్తింప చేయాలనీ కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు లక్ష నుండి 2 లక్షలకు, హెల్పర్స్ కు 50 వేల నుండి లక్షకు పెంచుతూ, 60 సంవత్సరాలు దాటిన వారికి వాలంటరీ రిటైర్మెంట్ ను నిర్ణయం చేస్తూ, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ తేదీ:31.5.2025 న జిఓ నెంబర్ 8 నీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

ఇది తెలంగాణ రాష్ట్రంలో సీఐటీయూ సంఘం ఆధ్వర్యం లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సుదీర్ఘకాలం నిర్వహించిన పోరాటాల ఫలితం.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో 24 రోజులు నిరవధిక సమ్మె చేశాము. 2024 ఏప్రిల్ నుండి జూలై వరకు ఇదే డిమాండ్ పైన నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాము. అన్ని జిల్లాల్లో రిలే నిరాహార దీక్షలు చేశాము. కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలు,ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతి పత్రాలు అందజేశాము. వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ముఖ్యమంత్రి గారి ఇల్లు ముట్టడి చేశాము. ఈ పోరాటాల ఫలితంగా ఐసిడిఎస్ మంత్రి సీతక్క గారు జులై 16న మీడియా ముందుకు వచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 2 లక్షలు, హెల్పర్స్ కు లక్ష పెంచుతామని రెండు రోజుల్లో జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజులైనా జీవో రాకపోవడంతో జులై 19న ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీస్ ను ముట్టడి చేశాము. ఈ పోరాటం పెద్ద ఎత్తున జరిగింది. ఐసిడిఎస్ డైరెక్టర్ గారు ధర్నా వద్దకు వచ్చి మాట్లాడారు. అనంతరం రెండవ దఫా చర్చలు జరిపారు.

ఈ చర్చల్లో మంత్రి గారి హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని, పెన్షన్ ఇస్తామని చెప్పారు. ఈ సౌకర్యాలన్నీ 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన వాళ్లందరికీ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ హామీలతో ధర్నా విరమించడం జరిగింది. తర్వాత కాలంలో కూడా ప్రభుత్వ హామీ ప్రకారం కొత్త జీవో ఇవ్వాలని నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించాము. అసెంబ్లీ శీతాకాలం సమావేశాల సందర్భంగా డిసెంబర్ 12న ఛలో హైదరాబాద్ నిర్వహించాము.మార్చి 17,18 తేదీల్లో రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ ఆఫీసుల ముందు 48 గంటల ధర్నా, వంటా వార్పు నిర్వహించాము.ఇంకా తదితర అనేక పోరాటాలు నిరంతరం చేశాము.

ఈ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మే 31న జీవో 8 ని విడుదల చేసింది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగుల సమరశీల పోరాటాల ఫలితం.

అయితే ఈ జీవోను సవరించాల్సిన అవసరం ఉంది.

ఎందుకంటే ఈ జీవోలో ఈ బెనిఫిట్స్ అన్ని ఇకనుండి అమలు చేస్తామని ఉంది. ఇది అన్యాయం.గతంలో ఐసిడిఎస్ మంత్రి గారు ఐసిడిఎస్ అధికారులు ఇచ్చిన హామీలను 2024 జులై 1 నుండి వర్తింప చేస్తామని ఇచ్చిన హామీలను ఈలో పొందుపరచలేదు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ కు అన్యాయం జరుగుతుంది. కొత్త జీవో వస్తుందని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి మాకు చెల్లిస్తారని వేయి కళ్ళతో వీళ్ళు ఎదురు చూస్తున్నారు.

ఇలాంటి సమయంలో పెంచిన బెనిఫిట్స్ వీరికి చెల్లించకపోవడం అత్యంత అన్యాయం. వయసు పైబడ్డ వారిని ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు. 10 వేల మందికి నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి.జిఓ నెంబర్ 8 ని సవరించాలి.ఈ జిఓ లో పొందుపరిచిన అంశాలను 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన వాళ్ళందరికీ వర్తింప చేస్తామని జిఓ లో సవరించాలి. ఈ విధంగా జీవో నంబర్ 8 ని సవరించి రిటైర్మెంట్ అయిన 10 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చింతమడుగే జీవనోపాధి

- రాంపూర్ గ్రామ మత్స్యకారులు - మేము నష్ట పోతున్నం : దస్తురాబాద్ మత్స్యకారులు
- గోదావరి వద్ద ఉద్రికత - సమస్యలను పరిష్కారించే వరకు చేపల వేట వెళ్లవద్దు : ఏడీ



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ : భూత్కుర్ గ్రామ పం చాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో గల గోదావరిలోని చింత మడుగే మాకు జీవనోపాధి అని రాంపూర్ గ్రామ మత్స్యకారులు అన్నారు. రాంపూర్ గ్రామ శివారులోని గోదావరికి వెళ్లే దారిలో మత్స్యశాఖ అధికారు ల తీరుపై ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా పూర్వీకులు గోదావరికి సమీపంలో చేపల వేట కొనసాగించారు. ఈ మడుగే మా పిల్ల భవిష్యత్ అని అన్నారు. మేము ఎవరి పరిధిలోకి పోము, మా పరిధిలోకి ఎవరిని రానివ్వం అని పేర్కొన్నారు. ఏడీ, ఎఫ్డీవో నిర్లక్ష్యం నశించాలని, పాత పద్ధతిలోనే లైసెన్స్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అధికారులు చెప్పిన విధంగా దస్తురాబాద్ గ్రామ మత్స్యకారులు చేపల వేటకు రావడంతో మళ్లీ శనివారం గోదావరి వద్ద ఉద్రికత్త పరిస్థితులు నెలకున్నాయి. దస్తురాబాద్, కడెం ఎస్ఐలు సాయి కుమార్, కృష్ణ సాగర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకున్నారు. దస్తురాబాద్ గ్రామ మత్స్యకారులను గంగమ్మ గుడి వద్దకు పంపారు. ఎలాంటి ఘర్షణలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

**- సమస్యను పరిష్కారించే వరకు చేపల వేట వెళ్లవద్దు**

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ త్తుల విశ్వంబర్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఏడీ రాజనర్సయ్య, ఎఫ్డీవో విజయ్ కిరాంకర్, ఖానాపూర్ సీఐ అజయ్లు దస్తురాబా ద్, రాంపూర్ గ్రామాల మత్స్యకారులతో మా ట్లాడారు. ఇరు వర్గాల సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో మత్స్యకారులతో మాట్లాడుతామని ఏడీ తెలిపారు. అప్పటి వరకు దస్తురాబాద్, రాంపూర్ గ్రామాల మత్స్యకారులు గోదావరివరి చేపల వేటకు వెళ్లవద్దు అని సూచించారు.

# మైక్రో ఫైనాన్స్ల ఆగడాలు



- మహిళా సంఘాలకు గాలం
- అమాయకులే లక్ష్యంగా ఆర్థిక వ్యాపారం
- తక్కువ వడ్డీకే రుణాల పేరిట వల
- రుణాల రికవరీ కోసం వేధింపులు

సత్యమేవ జయతే -నిర్మల్ : నిర్మల్ జిల్లాలో మైక్రో ఫైనాన్స్ల లొల్లి మొదలైంది. రెండేళ్ల క్రితం వరకు పెద్ద ఎత్తున తమ కార్యకలాపాలను సాగించి వివాదాల్లో కూరుకుపోయిన ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు అప్పటి నుంచి కనుమరుగయ్యాయి. అప్పట్లో పోలీసులు అక్రమ మైక్రో ఫైనాన్స్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో వారంతా గతంలోనే తోకముడిచారు. అయితే కొంతకాలం నుంచి మళ్లీ చాపకింద నీరులా పలు ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలకు చెందిన సిబ్బంది గ్రామాలు, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే కొంతమంది మహిళా పొదుపు సంఘాల సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి సహకారంతో ఇతర మహిళలకు బలవంతంగానే రుణాలు అంటగట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొదట్లో అతి తక్కువ వడ్డీ అని చెప్పి రుణాలు ఇచ్చిన ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు, ఆ తర్వాత వాయిదాల రూపంలో రుణాలు తీసుకున్న మహిళల నుంచి ఎక్కువ వడ్డీ వసూలు చేస్తుండడం వివాదాలకు కారణమవుతున్నది. ఇటీవల నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన దాదాపు 100 మందికి పైగా మహిళలు కలెక్టర్ను కలిసి స్వయంగా ఫిర్యాదు చేసి మైక్రో ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**- అధిక వడ్డీ వసూళ్లు**

కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అమాయక మహిళలకు అవసరం లేకున్నా రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులను అధికంగా వసూలు చేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు ఆలస్యమైతే మహిళలకు పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే మైక్రో ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు దురుసుగా మాట్లాడుతున్నారు.

అసలు డబ్బులతోపాటు వడ్డీ డబ్బులు చెల్లించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామంటూ మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రుణాలు తీసుకున్నవారితోపాటు గ్యారెంటీగా ఉన్న వారిని వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వసూళ్ల కోసం తమ ప్రాంతాల్లోకి వస్తున్నారంటేనే రుణాలు తీసుకున్నవారు వణికి పోతున్నారు. ఇప్పటికైనా వారి ఆగడాలకు చెక్ పెట్టాలని బాధితులు కోరుతున్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యం



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య సేవ అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ బచ్చన్నపేట ముందుకు సాగుతుందని క్లబ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రతినిధులు జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రామిని మదన మోహన్, మూసిని రాజు, మల్లవరం వెంకటేశ్వర రెడ్డి, కొయ్యాడ శ్రీనివాస్, మేకల రంగా రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాట చేసిచ మందులు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో క్లబ్ ఆవిర్భవించినప్పటి నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రంజిత్ కుమార్, విజ్ఞశ్రీ, నిశాంత్, ప్రీతి దయాళ్, సృజన్ కుమార్, శివ, కనక రాజు, సంతోషిణి, స్వప్న మూర్తి, లింగమూర్తి, నవీన్, సతీష్ సేవలు అందించగా లయన్స్ కార్యవర్గ సభ్యులు, బద్దిపడగ గోపాల్ రెడ్డి, మట్టి శ్రీనివాస్, ఫిరోజ్, జిల్లా రాజేశ్వర్, జిల్లా రాజు, వెల్దుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

సోమవారం 02 జూన్ 2025

# రాష్ట్రానికే కొండాపూర్ మండలం ఆదర్శంగా నిలవాలి

## -ఆర్డీవో రవీందర్ రెడ్డి





సత్యమేవ జయతే- సంగారెడ్డి భూ పైలట్ ప్రాజెక్టులో కొండాపూర్ మండలం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి అన్నారు.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామస్థాయిలో సభలు నిర్వహించి నేరుగా దరఖాస్తులు స్వీకరించి నెలరోజులపాటు సమస్యను పరిష్కరించే విధంగా కొండాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గత నెలలో 5వ తేదీన మండలంలోని తొగరు పల్లిలో ప్రారంభించామని, ఆ తర్వాత అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతుల యొక్క భూ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించి సరైన పత్రాలు అందజేస్తామని ఆర్డిఓ రవీందర్ రెడ్డి తెలియజేశారు. కొండాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఈ మండలంలో ఉన్నటువంటి భూ సమస్యలన్నీ పరిష్కరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మండలంలో మొత్తం 1718 దరఖాస్తులు రాగా అందులో 800 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని మిగిలిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఈ నెల రోజులపాటు 12 మంది డిప్యూటీ తహసిల్దారు ఆ రైలు సర్వేలు రెవెన్యూ సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాల్లో మల్లి గ్రామసభలు నిర్వహించి సమస్యలు పూర్తిగా పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకూడదని తమ లక్ష్యమని సందర్భంగా అన్నారు. తొరపల్లి మరియు అలియాబాద్ గ్రామాలలో ఇల్లు కోల్పోయిన వారికి కూడా ఇండ్ల పట్టాలు అందజేస్తామని సందర్భంగా ఆయన తెలిపారు. జూన్ 3 వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో భూభారతి చట్టం అమలవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు మండలంలో రైతుల యొక్క భూ సమస్యల కోసం కృషి చేసిన రెవెన్యూ సిబ్బంది అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ ఆర్ ఐ లు రాజు, రామ్ చందర్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, సిబ్బంది రమేష్ ఆంజనేయులు, సరిత, షను, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల అగచాట్లు..!





### మూడునెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో..

### = డీలర్ల తిప్పలు..వినియోగదారుల అవస్థలు...

సత్యమేవ జయతే, జూన్ 1, కుత్బుల్లాపూర్ ప్రతినిధి : ఈసారి వర్షాలు అధికంగా కురుస్తాయనే వాతావరణ శాఖ సూచన మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చౌక ధరల దుకాణాల వినియోగదారులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జూన్, జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి ఈ జూన్ నెలలోనే ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలు జారిచేశారు. దాంతో బాలానగర్ సర్కిల్ -1 పరిధిలోని రేషన్ షాప్ డీలర్లు మరియు వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్కిల్ వ్యాప్తంగా రేషన్ షాపులు చిన్న చిన్న షట్టర్ గదుల్లో నిర్వహించడం మూలాన ఒకేసారి మూడు నెలల రేషన్ సరుకులను నిల్వ చేసుకోవడం వారికి పెద్ద సవాలుగా మారింది. వినియోగదారులు ఒకేసారి గుంపులుగా అధిక సంఖ్యలో రేషన్ దుకాణాలకు పోటెత్తడంతో నిత్యవసర సరుకులు పంపిణి చేయడం డీలర్లకు పెద్ద సవాల్ గా మారింది. దానికితోడు మిషన్లు మొరాయించడంతో డీలర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. రేషన్ సరుకుల కోసం వినియోగదారులు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు రేషన్ షాపుల ముందు బారులు తీరుతూ సరుకులకోసం పడిగాపులుకాస్తున్నారు. రేషన్ దుకాణాల్లో సర్వర్లు మొరాయించడంతో అటు డీలర్లు ఇటు వినియోగదారులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. గంటలతరబడి లైన్లల్లో నిల్చోలేక ఆడవాళ్లు అనేక అవస్థలు పడుతున్నారు. రేషన్ షాపుల వద్ద ప్రభుత్వం ఎలాంటి మౌలిక వసతులు (త్రాగునీరు, నీడ మొ..!! )కల్పించకపోవడంతో సరుకుల కోసం లైన్లల్లో నిలుచున్న వినియోగదారులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆకలి దప్పికలకు ఓరుస్తూ అనేక అగచాట్లు పడుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కారించాలంటూ అటు రేషన్ దుకాణాల డీలర్లు ఇటు వినియోగదారులు కోరుతున్నాను.

# రిజర్వాయర్ వద్దు భూములను లాకోవద్దు

### - రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా

### - ప్రభుత్వం భూములను తీసుకుంటే రోడ్డున పడతామని ఆందోళన

### - భూమికి భూమి లేదా ఎకరానికి రూ. కోటి చెల్లించాలని డిమాండ్

### - తేల్చి చెప్పిన ఇర్విన్ గ్రామ రైతులు

సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : రిజర్వాయర్ వద్దు.. మాకు పొలాలే కావాలంటూ శనివారం మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ రైతులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. తాతల కాలం నుంచి ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నామని ..రిజర్వాయర్ నిర్మాణానికి ఆ భూములను తీసుకుంటే తాము రోడ్డున పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూముల్లో రిజర్వాయర్ వద్దే..వద్దంటూ తాము పలు రకాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని.. రూ.కోటి విలువ చేసే భూమికి సర్కార్ కేవలం 8,00,000 మాత్రమే ఇస్తుందని.. రైతుల అంగీకారం లేకుండానే ప్రభుత్వం ఆ భూములను తీసుకొని రైతుల బ్యాంకు ఖాతాల్లో ఎకరానికి ఎనిమిది లక్షల చొప్పున జమ చేస్తున్నదని మండిపడ్డారు. రిజర్వాయర్ పూర్తైతే రామపురం నల్లచెరువు ఇరువైపులా ఉన్న గ్రామాల్లోని రైతులు సుమారు వెయ్యి ఎకరాల వరకు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశా రు. గత బీఆర్ఎస్




ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోగానే.. వద్దని ప్రభుత్వ పెద్దలను కలిస్తే..ఆ ప్రతిపాదనను విరమించుకుని దాని స్థానంలో పంప్‌హౌస్‌ను నిర్మిస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రిజర్వాయర్ నిర్మాణం అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిందని.. రిజర్వాయర్ కోసం రాత్రి సమయాల్లో డ్రోన్ కెమెరాలతో సర్వే నిర్వహిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. ఆదుకుంటాడని భావించిన రేవంత్‌రెడ్డి తమను నిలువునా ముంచాలని చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- భూమికి బదులుగా భూమి ఇవ్వాలి

రిజర్వాయర్ నిర్మాణాన్ని రద్దు చేసి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో భూమికి బదులు భూమి ఇవ్వాలి. తమ తాతలు, తండ్రులు ఈ భూములనే నమ్ముకొని జీవించారు. మేము కూడా ఈ భూము ల్లో పంటలు పండించుకుని బతుకుతున్నాం. భూములు తీసుకొని మమ్మల్ని రోడ్డుపాలు చేయొద్దు. రిజర్వాయర్ నిర్మాణంతో మాకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. కొంతమంది పెద్దల ప్రయోజనాల కోసమే దానిని నిర్మిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రిజర్వాయర్ నిర్మాణాన్ని రద్దు చేయాలి.

%-% కదారి అల్లాజీ

- ఎకరానికి రూ. ఎనిమిది లక్షలేనా..?

ఇర్విన్ గ్రామ పరిసరాల్లో ఎకరానికి రూ. కోటి వరకు ధర పలుకుతున్నదని.. కానీ, ప్రభుత్వం ఎకరం భూమికి రూ. 8,00,000 నష్టపరిహారం కింద చెల్లిస్తే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ కోసం తమ భూములను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తే.. భూమికి బదులు భూమి ఇవ్వాలని లేకుంటే.. బయట మార్కెట్లో ఉన్న ధర ప్రకారం ఎకరానికి రూ. కోటి వరకు చెల్లించడంతోపాటు ఇంటికొక ఉద్యోగం, ఇండ్ల స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయకుండా భూములను బలవంతంగా తీసుకుంటే ఆత్మహత్యలు చేసుకుంటామని రైతులు హెచ్చరించారు.

- భూమి లేకపోతే మా పిల్లలకు పెళ్లిళ్లు కావు..

గ్రామాల్లో భూమి ఉంటేనే విలువ ఉంటుంది. కానీ, ప్రభుత్వం నాకున్న మూడు ఎకరాలను తీసుకోవాలని చూస్తున్నది. భూమి లేకపోతే మా పిల్లలు ఇతర ప్రాంతాలకు వలస వెల్లి జీవించాలి వస్తుంది. అంతేకాకుం డా పిల్లను కూడా ఇవ్వరు. భూములను మా నుంచి విడదీయొద్దు. ముఖ్యమంత్రి మా గోడు విని న్యాయం చేయాలి.

-అంజమ్మ రైతు

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సన్మానించిన గంగు ఉపేంద్ర శర్మ సత్కారం



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : న్యూఢిల్లీ నుండి పద్మశ్రీ అవార్డు పొంది తొలిసారి వరంగల్ నగరానికి వచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు వివిధ కులాల సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా వేయి స్తంభాల దేవాలయం ముందు అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ మందకృష్ణ మాదిగను ఘనంగా సత్కరించి స్వాగతించారు.మందకృష్ణ మాదిగ వేలాదిమంది సంఘాలతో ఊరేగింపుగా వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వస్తూ వేయి స్తంభాల దేవాలయం ఎదురుగా అర్చక సంఘాల నాయకులను చూసి ర్యాలీ వాహనం నుండి కిందికి దిగి ఆప్యాయంగా గంగు ఉపేందర్ శర్మను ఆలింగణం చేసుకొని పలకరించారు. వారికి పూలమాలతో గంగు ఉపేంద్ర శర్మ ఘనంగా సత్కరించారు. తాను ఎల్లవేళలా బ్రాహ్మణ అర్చక వర్గాలకు మద్దతుగా నిలుస్తానని అర్చక సంఘం లో 21 కులాలు అర్చకులు పూజలు చేయడం గొప్ప విశేషమని ఆయన పేర్కొన్నారు. ఆయనవెంట బీసీ ఉద్యమ నాయకుడు పృధ్వీరాజ్ కూడా ఉన్నారు.


## తెలంగాణ రాష్ట్రసంబురాలకు రెడీ.. ఘనంగా నిర్వహించాలి

### - అమరుల త్యాగఫలం

### - సబ్బండ వర్గాల కృషి

### - స్వరాష్ట్ర కల సాకారం

### - పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లావ్యాప్తంగా సోమవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ..అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రాల్లో, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల కేంద్రాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్దఎత్తున సంబురాలు నిర్వహించాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి సోమవారం అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు.
అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని ఆయన గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేండ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్‌కు కూడా దిక్సూచిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు.

# ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి



సత్యమేవ జయతే - షాద్ నగర్ షాద్ నగర్ : తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సమితి సభ్యులు అదివారం ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉద్యమకారులకు గుర్తింపు కార్డును అందజేయాలని ఆయనను కోరారు.
అదేవిధంగా షాద్‌నగర్ పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించేలా చూడాలని ఉద్యమకారుల కుటుంబలకు రూ.10లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సమితి సభ్యులు శ్రీనివాస్, ఆర్ల యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సుధకర్, రాజు, బాలునాయక్, నర్సింలు, రవికుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : భక్తులతో మెదక్ చర్చి కిటకిటలాడింది. ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది పర్యాటకులు, భక్తులు రావడంతో చర్చి లోపలి ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా యేసయ్య నామస్మరణలతో హోరెత్తింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గంట గంటకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు పాల్గొని యేసయ్యకు మొక్కులు తీర్చుకున్నారు.
భక్తులనుద్దేశించి చర్చి ప్రెసిబెటరీ ఇంచార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభువు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ఫాస్టర్లు భక్తులను ఆశీర్వదించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువన్ డగ్లస్, సంశాన్ సందీప్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డిగ్రీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



సత్యమేవ జయతే - రామాయంపేట రామాయంపేట : అర్హులైన వారు వెటర్నరీ డిగ్రీ కోర్సులకు తమ దరఖాస్తులను అందించాలని రామాయంపేట మండల వ్యవసాయశాఖ అధికారి, డివిజన్ డీఏవో. రాజ్‌నారాయణ పేర్కొన్నారు. ఆదివారం రామాయంపేటలో ఆయన మాట్లాడుతూ బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ ఆర్టికల్చర్, బీఎస్సీ వెటర్నరీ సైన్సులో డిగ్రీ కోర్సుకు సంబంధించి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.
ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు ఆచార్య జయశంకర్, కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన, పీవీ నరసింహారావు పశువైద్య విద్యాలయంలో ప్రవేశాలు పొందేందు కోసం ఈనెల 28 లోపు విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు.

## రెవెన్యు సదస్సులను విజయవంతం చేయాలి : రజినీ కుమారి



సత్యమేవ జయతే - రామాయంపేట రామాయంపేట : ఈనెల 3నుండి జరిగే రెవెన్యు సదస్సులను ప్రతి గ్రామంలో రైతులు విజయవంతం చేయాలని రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో రెవెన్యు సదస్సుల డాటాను విడుదల చేసి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఈనెల 3వ తారీఖు నుండి 20న వరకు ప్రతి గ్రామంలో రెవెన్యు సమావేశాలు ఉంటాయని భూ భారతికి సబంధించిన అంశాలను రెవెన్యు సదస్సులో రైతులు తెలుపాలన్నారు.
ఈ నెల 3న తొనిగండ్ల, 4న లక్ష్మాపూర్, 5న ఝాన్సీలింగాపూర్, సదాశివనగర్, 6న సుతారిపల్లి, శివ్వాయపల్లి, 9ప కోమటిపల్లి, 10న అక్కన్నపేట, 11న డి.ధర్మారం, 12న కోనాపూర్, 13న దామరచెర్వు, 16న దంతెపల్లి , 17న పర్వతాపూర్, 18న కాట్రియాల, 19న రాయిలాపూర్, 20న రామాయపేటలలో రెవెన్యు సదస్సులు జరుగుతాయన్నారు. ఈ సదస్సులలో రైతులకు సంబంధించిన భూ భారతి సమస్యలపై పరిష్కరించుకోవాలన్నారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి: తహసీల్దార్ భాస్కర్



సత్యమేవ జయతే - కంగ్టి కంగ్టి : జూన్ 3 నుంచి కంగ్టి మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను (%=వజవఅబవ ఝుఝుంంబశ్రీబ%) ప్రతిరైతు వినియోగించుకోవాలని కంగ్టి తహసీల్దార్ భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భూభారతిలో భాగంగా ఈ నెల 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని చెప్పారు.
ఈనెల 3న జమ్గి(బి), దెగుల్‌వాడి, 4న జమ్గి(కె), భీంరా, 5న ఎంపల్లి, నాగూర్(కె), జూన్ 6న వల్మూర్, నాగూర్(బి), ఈనెల 9న బాన్సువాడ, సిద్దంగిర్గ, 10న దామరిగిద్ద, ఎన్కెమూరి, 11న ఘన్‌పూర్, రాంతీర్థ్, 12న రాసోల్, నాగన్‌పల్లి, 13న ముర్కుంజాల్, గాజుల్‌పాడ్, 16న చాప్టా(కె), సుక్కల్‌తీర్థ్, 17న తుర్కవడగామ, చాప్టా(బి), 18న కంగ్టి, బోర్గి గ్రామాల్లో సదస్సులు ఉంటాయని వెల్లడించారు. రైతులు తమ భూసమస్యలను రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. భూభారతి నూతన చట్టం ద్వారా ఫిర్యాదు అందిన తరువాత గ్రామాల్లో విచారణ చేపట్టిన అనంతరం భూసమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# విస్తరణ.. వివాదం

**- 15 రోజుల్లో ఖాళీ చేయాలంటూ నోటీసులు అతికించిన అధికారులు**

**- పరిహారం ఇవ్వకుండా ఎలా ఖాళీ చేస్తామంటున్న బాధితులు**

**- మార్కెట్ విలువకు మూడింతలు అదనంగా చెల్లించాలని డిమాండ్**

**- తమ అభ్యంతరాలు పట్టించుకోకుండానే నోటీసులు ఎలా ఇస్తారంటూ మండిపాటు**

**- ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసినా న్యాయం జరగలేదంటూ ఆవేదన**

**- పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్**



సత్యమేవ జయతే - వేములవాడవేములవాడ : వేములవాడలో ప్రధాన రోడ్డు విస్తరణ అంశం వివాదమవుతోంది. బాధితుల అభిప్రాయాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండానే రోడ్డు విస్తరణ పనులకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్యంత విలువ గల దుకాణాలు, స్థలం పోవడంతోపాటు తాము జీవనోపాధి కోల్పోతున్నామని, ఈ నేపథ్యంలో మార్కెట్ విలువకు మూడింతల అధిక పరిహారం ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నా.. అధికారయంత్రాంగం ఎటువంటి స్పష్టతా ఇవ్వకుండానే విస్తరణకు ముందుకు వెళ్తున్నదన్న ఆవేదన వ్యక్తమవుతోంది. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఒప్పించి ముందుకు వెళ్లాలన్న డిమాండ్ వస్తుండగా.. అధికారులు ఎలా స్పందిస్తారోనన్న ఉత్కంఠ నెలకొంది.
రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రధాన రహదారి విస్తరణ చేయడానికి గత కొంత కాలంగా ప్రతిపాదనలు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. గత ప్రభుత్వాలు సైతం రహదారి విస్తరణ కోసం పలుమార్లు అంచనాలు వేయడం.. ఆ తదుపరి పలు కారణాలతో నిలిపివేసిన సందర్భాలున్నాయి. నిజానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రధాన రహదారిని విస్తరించడానికి చర్యలు తీసుకున్నది. కాగా, ప్రధాన రహదారి మొత్తం రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉండగా అప్పటి శాసనసభ్యుడు రమేశ్‌బాబు వేములవాడ ఆలయ ఏరియా అభివృద్ధి ప్రాధికార సంస్థలోకి మార్చారు. ఇప్పుడు ఇదే రోడ్డు విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. ఇందులో ప్రధాన రహదారి మూలవాగు నుంచి రాజన్న ఆలయం వరకు మొదటి దశ, అకడి నుంచి పోలీస్ స్టేషన్ వరకు రెండో దశలో 80 అడుగుల మేర విస్తరణ చేయాలని ప్రతిపాదనలను సిద్ధం చేసింది.
ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రహదారి విస్తరణకు జీ2/77/2024 ద్వారా 06/09/2024న 243 నివాసాలు, దుకాణాలు విస్తరణలో ఎఫెక్ట్ అవుతున్నాయని పేర్కొంటూ ప్రైమరీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తదుపరి వేములవాడ ఆర్డీవో అధ్యక్షతన నిర్వాసితులతో ఒక సమాశం జరిగిందని బాధితులు చెబుతున్నారు. అయితే, సమావేశం ప్రారంభానికి ముందే రిజిస్టర్‌లో అందరి సంతకాలు తీసుకున్నారని, వాటి ఆధారంగా చేసుకొని.. తాము అన్నింటికీ ఒప్పుకొన్నట్లుగా రాసుకున్నారని బాధితులు ప్రస్తుతం చెబుతున్నారు. సమావేశంలో తాము వ్యక్తం చేసిన పలు అభ్యంతరాలు ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నది బాధితుల మాట. ఇది కొనసాగుతుండగానే.. 21/01/2025న ప్రధాన రహదారి భూ సేకరణపై రెండో నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో రోడ్డు విస్తరణకు సంబంధించి జరిపే భూ సేకరణలో తకువ మొత్తంలో వ్యవసాయేతర, వాణిజ్యపరమైన, నివాసాలు పోతున్నాయని, పూర్తిగా పోవడం లేదని, దీని ద్వారా ఏ వ్యక్తి కూడా జీవనోపాధి కోల్పోవడం లేదని, నిర్వాసితులు కావడం లేదని, కావున భూసేకరణ కింద పునరావాసం, ఉపాధి కల్పన వీరికి వర్తించదని సదరు నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. దీనిని బాధితులు తప్పుబట్టారు.
ఏళ్ల తరబడిగా తమ జీవనోపాధికి అండగా ఉన్న దుకాణాలు పోతున్నాయని, దాదాపు దుకాణాదారులతోపాటు వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారు సుమారు 2 వేల పైచిలుకు వ్యక్తులు జీవనోపాధి కోల్పోతున్నారని పేర్కొంటూ.. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేశారు. ఆధారాలతో లిఖిత పూర్వకంగా విన్నవించారు. వాస్తవాలను దాచి.. అధికారులు తప్పుడు నోటిఫికేషన్లు ఇచ్చారని పేర్కొన్నారు. విషయాలను ఆధారాలతో సహా వివరించడానికి వెళ్తే.. తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ.. గత కొద్ది కాలంగా దుకాణం దారులు పేర్కొంటూ వస్తున్నారు. అయితే, అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో చాలా మంది కోర్టును ఆశ్రయించి స్టేటస్‌కో తెచ్చుకున్నారు. ఈ స్టేటస్‌కో.. జూన్ మొదటి వారం వరకు ఉంది. స్టేటస్ కో ఇచ్చినప్పటికీ అధికారులు వాటిని బేఖాతరు చేస్తూ కేవలం నలుగురికి మాత్రమే ఉన్నదని పేర్కొంటూ సర్వే అంచనాలను యథావిధిగా పూర్తి చేశారు.

**- 15 రోజుల్లో ఖాళీ చేయాలని నోటీసుల జారీ**

ఒకవైపు కోర్టును ఆశ్రయించిన బాధితులు.. తాము రోడ్డు విస్తరణకు వ్యతిరేకం కాదని, అయితే.. తమకు సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బహిరంగ మార్కెట్ విలువను పరిగణలోకి తీసుకొని.. దానికి మూడింతలు అదనంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇదే విషయాన్ని ఇటు అధికారులకు, అటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ, ఇవేవీ వినకుండానే సంబంధిత అధికారులు శనివారం దుకాణాలకు నోటీసులు అతికించారు. 15 రోజుల్లో ఖాళీ చేయాలంటూ సదరు నోటీసుల్లో స్పష్టం చేయడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తరహాలోనే తమను బెదిరిస్తున్నారని, అధికారులు తమ మొర ఇప్పటికైనా వినాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా.. పరిహారం, జీవనో పాధి విషయంలో తమకు ఎటువంటి అభయం ఇవ్వకుండానే.. తమపై జులుం చూపించడం ఏమిటన్న వాదనను వినిపిస్తున్నారు. మరోవైపు.. ప్రధాన రహదారి విస్తరణ అంచనా నివేదికలు పూర్తి తప్పుల తడకగా ఉన్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కొలతలు సరిగా వేయలేదని, రెండంతస్తుల భవనం ఉంటే జీ ప్లస్ వన్‌గా చూపించారని. 24 గజాల స్థలం పోతుండగా కేవలం 12 గజాలుగా మాత్రమే చూపిస్తున్నారని, భవనాలను సరిగా అంచనా వేయడం లేదని, అందులోనూ నిర్వాసితుల పేర్లు తండ్రి చోట, భార్యది పడిందని, మరోచోట భర్తనే తండ్రిగా చూపుతూ అనేక తప్పుల తడకల నివేదిక రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ఆధారాలతో చూపించేందుకు వెళితే.. అధికారులు తమను పట్టించుకోవడం లేదని 'నమస్తే తెలంగాణ'తో ఆవేదన వ్యక్తం చేశారు. తమ దుకాణాలు, స్థలాలు పట్టణ నడి ఒడ్డులో ఉన్నాయని, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం చూస్తే గజానికి రూ.లక్ష వరకు ఉందని, దీనికి పరిహారం పెంచి ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తుంటే.. తమ మాట ఏమాత్రం వినకుండా గజానికి రూ.30 వేలు మాత్రమే ఇస్తామంటూ చెబుతున్నారని, అందులోనూ స్పష్టత లేదని బాధితులు పేర్కొంటున్నారు. అయితే, తాము రోడ్డు విస్తరణకు వ్యతిరేకం కాదని, దానికి ముందు తమ విన్నపాలు విని న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారయంత్రాంగం వినకపోతే.. తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని స్పష్టం చేస్తున్నారు. ఈ విషయమై వేములవాడ ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి వివరణ కోరేందుకు సంప్రదించగా స్పందించలేదు.

**- న్యాయ పోరాటం చేస్తాం..**

ఏళ్ల తరబడిగా ఈ దుకాణాలను నమ్ముకొని బతుకుతున్నాం. రోడ్డు విస్తరణలో జీవనాధారం మొత్తం పోతుంది. నాతోపాటు వందల కుటుంబాలు ఆధారం కోల్పోతున్నాయి. అయినా.. రోడ్డు విస్తరణను మేం వ్యతిరేకించడం లేదు. సహకరిస్తామని చెపుతున్నాం. అయితే, మార్కెట్ విలువపై మూడింతల పరిహారం అడుగుతున్నాం. అలాగే, జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయం చూపించమని కోరుతున్నాం. మా విన్నపాలను ఏమాత్రం వినకుండానే.. పదిహేను రోజుల్లో ఖాళీ చేయాలంటూ ఆఘమేఘాల మీద నోటీసులు అతికిస్తే.. మా కుటుంబాలు ఏం కావాలో అధికారులే చెప్పాలి. అందుకే.. మాకు న్యాయ పోరాటం తప్ప మరో మార్గం కనిపించడం లేదు.

%-% పొలాస రాజేశ్వర్

**- అన్యాయం జరుగుతుంది**

మేం రోడ్డు వెడల్పునకు ఏమాత్రం వ్యతిరేకం కాదు. అయితే, మా డిమాండ్ ఏమిటంటే.. మార్కెట్‌కు ధరకు మూడింతల పరిహారం ఇవ్వాలని కోరుతున్నాం. అంతేకాదు.. చాలా మందిమి ఉపాధి కోల్పోతున్నాం. అధికారులు ఈ విషయంలో తప్పు దారిలో వెళు _న్నారు. మా విజప్తులను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. పూర్తి స్థాయిలో మరోసారి అంచనాలు వేయడమేకాకుండా.. పరిహారం పెంచి ఇస్తే.. మాకు మేముగా స్వచ్ఛందంగా సహకరిస్తాం. కానీ, పరిహారం ఇవ్వకుండా, జీవోపాధి కల్పించకుండా అధికారులు ముందుకు వెళ్తున్న తీరు మాకు ఆందోళన కలిగిస్తుంది. తప్పని పరిస్థితుల్లో న్యాయం కోసం మా వంతు ప్రయత్నం చేయక తప్పదు.

%-% కొమ్మ శంకర్, బాధితుడు

# పొగాకుకు దూరంగా ఉండాలి




## - జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ.. అవగాహన, మానసిక బలంతో పొగాకు వినియోగాన్ని తగ్గించగలిగితే లక్షల మరణాలను కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అశ్రిత రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**- వ్యాధులు ప్రబలకుండా చర్యలు..**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సమాచారం సేకరిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ప్రభుత్వ ఆస్పత్రులలో దయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులో ఉనాన్నాయన్నారు. ప్రతిరోజు ఇంటింటి వ్యాధుల సర్వే నిర్వహిస్తూ.. జూన్ నెలను యాంటీ మలేరియా నెలగా, జూలై నెలను యాంటీ డెంగ్యూ నెలగా నిర్వహిస్తామని తెలిపారు.

**- యువత దూరంగా ఉండాలి**

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 31 (నమస్తే తెలంగాణ): పొగాకు వాడకాన్ని యువత దూరంగా ఉండాలని 4వ అదనపు జిల్లా జడ్జి సాయిభూపతి పిలుపునిచ్చారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సంయుక్తంగా శనివారం కోర్టుహాల్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పొగాకు వాడకూడదని న్యాయవాదులు తమ కక్షిదారులకు నచ్చజెప్పినైట్లైయితే మార్పు జరుగుతుందన్నారు.
నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికిశోర్, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి మహ్మద్ అబుద్దుల్ జావేద్ పాషా, ఉపాధ్యక్షులు రవీందర్, జి.చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి గోపి, స్పోర్ట్స్ కార్యదర్శి ఎమ్.సాయిచంద్, మహిళా ప్రతినిధి పద్మావతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీలత, లోకేశ్, ప్రొనీత్‌సింగ్ పవార్, మోహన్. భీమ్‌సింగ్, ఆశ, అక్షయ్‌సింగ్, వెంకటేశ్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 3 గంటల సమయం



సత్యమేవ జయతే - భద్రాచలంలో భద్రాచలంలో : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రామచంద్ర స్వామి మూలవరులకు అర్చకులు అభిషేకాలతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంగారు పుష్పాలతో అర్చన చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలు శ్రీరామ నామస్మరణలతో మారుమోగింది. లక్షణ సమేత సీతారాముని ప్రత్యేక దర్శనానికి 2 గంటలు, సర్వ దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది.ఇక యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆయలంలో భక్తులు రద్ద నెలకొన్నది. ఆదివారం ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావచ్చారు. దీంతో క్యూలైన్లలో పూర్తిగా నిండిపోయాయి. నారసింహుని దర్శనానికి 2 గంటలకుపైగా సమయం పడుతున్నది.

# ఇంకా కొనసాగుతున్న పనులు.. మలక్‌పేటలో నేడూ తప్పని ట్రాఫిక్ తిప్పలు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదే్రాబాద్ : మలక్‌పేటలో నేడూ ట్రాఫిక్ తిప్పలు తప్పేలా లేవు. చాదర్‌ఘాట్-దిల్‌సుక్‌నగర్ మార్గంలో ప్రధాన రహదారిపై పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో రోడ్డుపైకి మురుగునీరు ముంచెత్తడంతో గత రెండు రోజులుగా వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. సమస్య జటిలంగా మారడంతో అధికారులు చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో ఆదివారమూ వాహనదారులకు ట్రాఫిక్ సమస్య ఎదురుకానుంది. ఈ నేపథ్యంలో చాదర్‌ఘాట్ నుంచి దిల్‌సుక్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని అధికారులు సూచించారు. ఈ రూట్‌లో ట్రాఫిక్ నిలిచిపోయే అవకాశం ఉందని, అందువల్ల వాహనదారులు వారికి అనువైన మార్గంలో వెళ్లాలని తెలిపారు.

- ప్రధాన రహదారిపై పరేషాన్

డ్రైనేజీ పైప్ పగిలిపోవడంతో మురుగు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర సౌకర్యంగా మారింది. కాగా, చంచల్‌గూడ జైలు వద్ద నుంచి వచ్చే వరద నీటి కాలువ పిల్లర్ నంబర్ 14, 18 వద్ద డ్రైనేజీ లైన్ లో కలవడంతోని ముంపు సమస్య ఏర్పడింది. ఒకే లైన్లో వరదనీటి కాలువ, మురుగు కాలువ కలిసి ఉండడంతోనే తరచూ మురుగునీరు పొంగిపొర్లుతున్నది. ప్రస్తుతం ఉన్న సామర్థ్యం కంటే మురుగునీరు వరద నీరు ప్రవహిస్తుండటంతో డ్రైనేజీ లైన్లో లీకేజీలు అవుతున్నాయి.

సమస్య నివారించడానికి జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు రెండు వేర్వేరు పైప్‌లైన్ల పనులను చేపట్టాలని నిర్ణయించి, వాటి పనుల ప్రక్రియను ప్రారంభించారు. కాగా, నల్గొండ చౌరస్తా



మార్గంలోడ్రైనేజీ మురుగునీరు వారం రోజులుగా పొంగిపొర్లుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరంతా మలక్‌పేట అండర్ రైల్వే బ్రిడ్జి వరకు వెళ్లడంతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. మలక్ పేట రైల్వే బ్రిడ్జి వద్ద మురుగునీరు నిలిచి పోవడంతో గంటల తరబడి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇదిలా ఉంటే మలక్‌పేట- నల్గొండ క్రాస్ రోడ్డులో మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని జీహెచ్ఎం కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, జలమండలి సీజీఎం నాగేంద్ర కుమార్, మలక్ పేట జీహెచ్ఎంసీ డీసీ జయంత్, ఉన్నతాధికారులు సందర్శించారు. మురుగునీటి ఆధునీకరణ పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు.

# హుజూర్‌నగర్ ఎస్‌బీఐ ఏటీఎంలో 20 లక్షల చోరీ..



సత్యమేవ జయతే - హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో భారీ ఏటీఎం చోరీ జరిగింది. పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసిన దుండగులు రూ.20 లక్షలు దోచుకెళ్లారు. ఆదివారం ( జూన్ 1) తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఫార్చునర్ కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేశారు. అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. అనంతరం ఏటీఎంకు నిప్పు పెట్టి వెళ్లారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దుండగుల కోసం గాలిస్తున్నారు పోలీసులు.

- బ్యాంకర్లను ముందే హెచ్చరించిన సీఐ..

హుజూర్‌నగర్ పట్టణంలో ఎస్‌బీఐకి సంబంధించిన 4 ఏటీఎంలు ఉన్నాయని, ప్రస్తుతం దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండటంతో ఏటీఎం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు రాత్రి వేళలో మూసివేయడం గాని సెక్యూరిటీ గార్డునైనా నియమించాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు గతంలో హెచ్చరించారు. సీఐ ఆదేశాలతో ఎస్ఐ ముత్తయ్య గత నెల 27న అంటే నాలుగు రోజుల క్రితమే ఏటీఎంలు నిర్వహించే అన్ని బ్యాంకులకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించి ముందస్తుగా హెచ్చరించి ఆదేశాలు ఇచ్చారు. అయినా బ్యాంకు సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

## నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటు పూజలు.. శ్రీకాళహస్తి వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు



సత్యమేవ జయతే - శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ఆలయానికి చెందిన వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై ఆలయ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.

ఈ నెల 29న శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధి వీధిలో ఉన్న రాఘవేంద్ర స్వామి మఠంలో హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ఈ పూజలను ముక్కంటి ఆలయంలో పనిచేస్తున్న కొందరు అర్చకులు, వేద పండితులు నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆలయ ఆచార వ్యవహారాలకు, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పూజలు నిర్వహించడంపై ఆలయ అధికారులు సీరియస్‌గా స్పందించి, సంబంధిత వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ ఘటన ఆలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఎస్పీ శబరీష్ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు




సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మావోయిస్టులు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు ఎస్పీ ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఛత్తీస్ గఢ్-మహారాష్ట్రలకు చెందిన ఎనిమిది మంది మావోయిస్టులు లొంగిపోయారని, వారికి ప్రభుత్వ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలి పారు.

లొంగిపోయిన వారిలో డివిజన్ కమిటీ సభ్యుడు దొర్పెట్టి మిర్గు, ఏరియా కమిటీ సభ్యురాలు మడవి టిడో, ఏరియా కమిటీ సభ్యుడు మిడియం భీమాతోపాటు పార్టీ సభ్యులు ఉయిక అనిత, మడకం కమలేశ్, సోయం భీమే, మడవి మడక, మదవి ఇడుమలు ఉన్నట్లు తెలిపారు. అజ్ఞా తంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన సూచించారు. సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీ రవీందర్, సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

# నిర్బంధాన్ని ఎదురించి అస్తిత్వ పోరాటం

**నిర్బంధాన్ని ఎదురించి అస్తిత్వ పోరాటం**

**- రాష్ట్ర సాధనను ప్రజాస్వామిక హక్కుగా భావించినం**

**- నీళ్లు, నిధులు, నియామకాల్లో అన్యాయాన్ని ఎత్తిచూపినం**

**- టీజేఎఫ్ రజతోత్సవ సభలో వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం**

**- వేడుకలను ఏడాదిపాటు నిర్వహిస్తామని ప్రకటన**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదే్రాబాద్ : 'తటస్థత, నిష్పాక్షికత అనే మాయ నుంచి బయటపడ్డం. తెలంగాణ అనే పదాన్ని నిషేధించిన రోజుల్లోనే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్)ను ఏర్పాటు చేసుకున్నం. భాష, సాహిత్యంలో వివక్షను బద్దలు కొట్టినం. నిర్బంధాలను ఎదురించి, అస్తిత్వ ఆకాంక్ష కోసం ముందుకు నడిచినం' అని టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం నారాయణ పేర్కొన్నారు. టీజేఎఫ్ స్థాపించి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో రజతోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిమంది జర్నలిస్టులు తరలివచ్చారు. ముందుగా ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టులు మిర్యాల్‌కార్ సునీల్, మునీర్‌కు నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు పత్రికాధిపతులుగా ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన జర్నలిస్టులుగా అనేక గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ప్రజాస్వామిక ఆకాంక్షగా భావించి ఉద్యమానికి నడుంబిగించామని తెలిపారు. 2001 మే 31న ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జర్నలిస్టులతో చిన్న సమావేశం ఏర్పాటు చేసి 'ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో ఓ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకొన్నామని, ఆ తర్వాత టీజేఎఫ్‌ను ఆవిష్కరించుకున్నామని గుర్తుచేశారు. యూనివర్సిటీల్లోని బుద్ధిజీవులు, విద్యార్థులు, లాయర్ల వెంట నడిచామని, ప్రజా సమూహాలకు నాయకత్వం వహించామని, అటు రాజకీయ పార్టీలు, ఇటు ప్రజాసంఘాల మధ్య సమన్వయ సాధనలో కీలక భూమిక పోషించామని చెప్పారు.

రెండు వేల మంది పాత్రికేయులతో ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లి ఒక పెద్ద మోర్చా జరిపామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ పదం ఉచ్చరించలేని రోజుల్లోనే లాయర్లు, విద్యార్థులు, ఉద్యోగులను పిలిచి మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేశామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపామని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీలో దీక్షకు దిగిన విద్యార్థులకు సంఘీభావంగా నిలిచామని గుర్తు చేశారు. రోజుల తరబడి టెంట్లు వేసుకొని వారి వెంట ఉండి పోరాడామని తెలిపారు.

జలీల్‌ఖాన్ ఆటోలో విద్యార్థుల కోసం ఆహారం తీసుకెళ్లామని గుర్తు చేసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నిర్బంధకాండను ఎదిరించి సింగరేణి ఏరియాల్లో యాత్ర చేశామని పేర్కొన్నారు. ఇలా అనేక చిక్కుల మధ్య అస్తిత్వ ఉద్యమం వెంట నడిచి, సఫలమయ్యేదాకా వెంటనడిచిన ఘనత టీజేఎఫ్‌కే దక్కిందని చెప్పారు. టీజేఎఫ్ రజతోత్సవాలను ఏడాదిపాటు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది మే 31లోగా టీజేఎఫ్ విజయాలు, ఉద్యమంలో పోషించిన పాత్రను గుర్తుచేసుకొనేలా ఓ పుస్తకాన్ని తీసుకొస్తామని అల్లం నారాయణ ప్రకటించారు. చరిత్రను మననం చేసుకొనేందుకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది జర్నలిస్టులకు




అభినందలు తెలిపారు.

- పాలకులను ప్రశ్నించేందుకు జేపీసీ అవసరం: దేవీప్రసాద్


ఉద్యోగ సంఘాలు, టీజేఎఫ్ ఏకమై ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ముఖ్యభూమిక పోషించాయని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ గుర్తుచేశారు. సంఘం పెట్టేందుకు భయపడే రోజుల్లో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం పురుడుపోసుకున్నదని చెప్పారు. ఆనాడు ఉద్యోగులకు కొన్ని రాజకీయ పార్టీలు సహకరించకున్నా టీజేఎఫ్ మాత్రం అండగా నిలిచిందని గుర్తు చేశారు. నాడు సమైక్య పాలకులను ఎదురించేందుకు జేఏసీ ఏర్పాటు చేసినట్టుగానే ఇప్పుడు పాలకుల పనితీరును ప్రశ్నించేందుకు మరో జేఏసీ ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ అడువుల్లో ఆదివాసీ, మావోయిస్టులపై కేంద్రం సాగిస్తున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో యూనియన్ ముందువరుసలో నిలిచిందని చెప్పారు. తెలంగాణ పోరాట చరిత్రను పుస్తకరూపంలోకి తీసుకురావాల్సిన అవశ్యకత ఉన్నదని, ఇందుకు జర్నలిస్టులే పూనుకోవాలని కోరారు. విమలక్క మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న దమన కాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామికవాదులు కేంద్రం తీరును వ్యతిరేకించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, ట్కస్కెబాబా, దుర్గం భాస్కర్, ప్రహ్లాద్, రమేశ్‌హాజారే, రాజారాంయాదవ్, కిశోర్, కట్ట కవిత తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాన్ని ఎదురించి అస్తిత్వ పోరాటం
- రాష్ట్ర సాధనను ప్రజాస్వామిక హక్కుగా భావించినం
- నీళ్లు, నిధులు, నియామకాల్లో అన్యాయాన్ని ఎత్తిచూపినం
- టీజేఎఫ్ రజతోత్సవ సభలో వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం
- వేడుకలను ఏడాదిపాటు నిర్వహిస్తామని ప్రకటన
సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదే్రాబాద్ : 'తటస్థత, నిష్పాక్షికత అనే మాయ నుంచి బయటపడ్డం. తెలంగాణ అనే పదాన్ని నిషేధించిన రోజుల్లోనే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్)ను ఏర్పాటు చేసుకున్నం. భాష, సాహిత్యంలో వివక్షను బద్దలు కొట్టినం. నిర్బంధాలను ఎదురించి, ఆస్తిత్వ ఆకాంక్ష కోసం ముందుకు నడిచినం' అని టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం నారాయణ పేర్కొన్నారు. టీజేఎఫ్ స్థాపించి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో రజతోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిమంది జర్నలిస్టులు తరలివచ్చారు. ముందుగా ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టులు మిర్యాల్‌కార్ సునీల్, మునీర్‌కు నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు పత్రికాధిపతులుగా ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన జర్నలిస్టులుగా అనేక గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ప్రజాస్వామిక ఆకాంక్షగా భావించి ఉద్యమానికి నడుంబిగించామని తెలిపారు. 2001 మే 31న ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జర్నలిస్టులతో చిన్న సమావేశం ఏర్పాటు చేసి 'ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో ఓ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకొన్నామని, ఆ తర్వాత టీజేఎఫ్‌ను ఆవిష్కరించుకున్నామని గుర్తుచేశారు. యూనివర్సిటీల్లోని బుద్ధిజీవులు, విద్యార్థులు, లాయర్ల వెంట నడిచామని, ప్రజా సమూహాలకు నాయకత్వం వహించామని, అటు రాజకీయ పార్టీలు, ఇటు ప్రజాసంఘాల మధ్య సమన్వయ సాధనలో కీలక భూమిక పోషించామని చెప్పారు.
రెండు వేల మంది పాత్రికేయులతో ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లి ఒక పెద్ద మోర్చా జరిపామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ పదం ఉచ్చరించలేని రోజుల్లోనే లాయర్లు, విద్యార్థులు, ఉద్యోగులను పిలిచి మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేశామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపామని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీలో దీక్షకు దిగిన విద్యార్థులకు సంఘీభావంగా నిలిచామని గుర్తు చేశారు. రోజుల తరబడి టెంట్లు వేసుకొని వారి వెంట ఉండి పోరాడామని తెలిపారు.
జలీల్‌ఖాన్ ఆటోలో విద్యార్థుల కోసం ఆహారం తీసుకెళ్లామని గుర్తు చేసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నిర్బంధకాండను ఎదిరించి సింగరేణి ఏరియాల్లో యాత్ర చేశామని పేర్కొన్నారు. ఇలా అనేక చిక్కుల మధ్య ఆస్తిత్వ ఉద్యమం వెంట నడిచి, సఫలమయ్యేదాకా వెంటనడిచిన ఘనత టీజేఎఫ్‌కే దక్కిందని చెప్పారు. టీజేఎఫ్ రజతోత్సవాలను ఏడాదిపాటు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది మే 31లోగా టీజేఎఫ్ విజయాలు, ఉద్యమంలో పోషించిన పాత్రను గుర్తుచేసుకొనేలా ఓ పుస్తకాన్ని తీసుకొస్తామని అల్లం నారాయణ ప్రకటించారు. చరిత్రను మననం చేసుకొనేందుకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది జర్నలిస్టులకు అభినందలు తెలిపారు.
- పాలకులను ప్రశ్నించేందుకు జేపీసీ అవసరం: దేవీప్రసాద్
ఉద్యోగ సంఘాలు, టీజేఎఫ్ ఏకమై ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ముఖ్యభూమిక పోషించాయని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ గుర్తుచేశారు. సంఘం పెట్టేందుకు భయపడే రోజుల్లో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం పురుడుపోసుకున్నదని చెప్పారు. ఆనాడు ఉద్యోగులకు కొన్ని రాజకీయ పార్టీలు సహకరించకున్నా టీజేఎఫ్ మాత్రం అండగా నిలిచిందని గుర్తు చేశారు. నాడు సమైక్య పాలకులను ఎదురించేందుకు జేఏసీ ఏర్పాటు చేసినట్టుగానే ఇప్పుడు పాలకుల పనితీరును ప్రశ్నించేందుకు మరో జేఏసీ ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ అడువుల్లో ఆదివాసీ, మావోయిస్టులపై కేంద్రం సాగిస్తున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో యూనియన్ ముందువరుసలో నిలిచిందని చెప్పారు. తెలంగాణ పోరాట చరిత్రను పుస్తకరూపంలోకి తీసుకురావాల్సిన అవశ్యకత ఉన్నదని, ఇందుకు జర్నలిస్టులే పూనుకోవాలని కోరారు. విమలక్క మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న దమన కాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామికవాదులు కేంద్రం తీరును వ్యతిరేకించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, ట్కస్కెబాబా, దుర్గం భాస్కర్, ప్రహ్లాద్, రమేశ్‌హాజారే, రాజారాంయాదవ్, కిశోర్, కట్ట కవిత తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీతో హైదరాబాద్‌లో ఐటీ

## - మహానాడులో ఏపీ సీఎం చంద్రబాబు



సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : నాడు హైటెక్ సిటీతో హైదరాబాద్‌లో ఐటీ ప్రారంభించానని.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా కృత్రిమ మేథ(ఏఐ)కి ప్రాధాన్యత ఇచ్చి తెలుగు జాతిని ముందుకు నడిపిస్తానని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఏపీలోని కడప శివారు చెర్లోపల్లిలో టీడీపీ మహానాడులో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీలో చూసినా టీడీపీ వర్సిటీ విద్యార్థులే ఉన్నారని.. మన పార్టీ చరిత్ర చింపేస్తే చిరిగేది కాదని పేర్కొన్నారు.
ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని స్పష్టంచేశారు. రూ.500 నోట్లు రద్దు చేయాలని మహానాడులో చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. డిజిటల్ కరెన్సీ వాడకం పెరిగిన నేపథ్యంలో అన్ని పెద్ద నోట్లను రద్దు చేస్తే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 5 రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ప్రారంభిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.ఎండ్

# కోడెలు మృత్యువాత పడుతున్నా ఎందుకు మాట్లాడటం లేదు..? : చల్మెడ లక్ష్మీనరసింహారావు



సత్యమేవ జయతే – వేములవాడ
వేములవాడ : వేములవాడ రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ద్వారా కోడేలు పిట్టల్లా రాలిపోయాయని ఇందుకు కారణమైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా చీమ చిటుక్కుమన్నా మాట్లాడే స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ కోడెలు మృత్యు పడుతున్నా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేకతో ఒకరికి 60 కోడెలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోని ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి నిజ కూడిన కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె మొక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు, ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. 500 చోట 1200కు పైగా కోడేలు ఉండడం.. కనీస ఆహారం లేక మృతి చెందడంలో అధికారులకు నాయకులకు కనీస మానవత్వం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
– మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా..?
అసలు రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా..? మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణికి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా పకడ్బందీగా పంపిణీ జరగాలని సూచించారు.
ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో లక్ష 50 వేల గోవులను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యయనం చేసి కాపాడాలని సూచించారు.
ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, నరాల శేఖర్, సిరిగి రామచందర్, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, ముద్ర కోల వెంకటేశం, నరాల దేవేందర్, నీలం శేఖర్, మల్లేశం, రాజు, పోతు అనిల్, సందీప్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో నేటి నుంచి రాజీవ్ యువ వికాసం..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్ లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు.

పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభు త్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారం భించనున్నారు.

ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించ నుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సిడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధులను కేటాయించింది.
ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు..

## ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల సెక్రెటరీ అలుగు వర్షిని సస్పెండ్ చేయాలి... వికారాబాద్ మండల బి. ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. పడిగాల అశోక్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...గురుకుల విద్యాశాఖ కార్యదర్శి అలుగు వర్షిని విద్యార్థులు తమ టాయిలెట్లను వారే శుభ్రం చేసుకోవడంలో తప్పు లేదని బహిరంగంగా మాట్లాడం చట్టరిత నేరం బాధ్యత వ్యవస్థ స్థానంలో ఉండి విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ఒక ఐఏఎస్ అధికారి ఈ రకంగా మాట్లాడం సరైనది కాదు గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకులాల్లో విద్యార్థులకు ఫుడ్ ఫైజును మరియు అనారోగ్య సమస్యలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి ఈ పరిస్థితులలో గురుకులాలను మెరుగుపరిచి విద్యార్థులకు మెరుగైన వైద్యం మెరుగైన ఆహారం విద్య అందించాల్సిన సెక్రటరీ కులాధిపత్య ధోరణితో ఎస్సి గురుకుల విద్యార్థుల పట్ల ప్రమాణ స్వీకరించడం సరి ఏది కాదు ఈ ఘటనకు ముఖ్యమంత్రి స్పందించి అలుగు వర్షిని సస్పెండ్ చేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధి చూపించుకోవాలని అన్నారుకెసిఆర్ ఆయంలో గురుకులాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గురుకులాలు నేడు అద్వాన స్థితిలో ఉన్నాయని అన్నారు...

## బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – ఉప్పల్ ఉప్పల్ : ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హైదరాబాద్ రామంతపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో మ్యాట్రిక్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి స్మారక ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మానవుడు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించగలడని తెలిపారు. ప్రతి మనిషి మంచి ఆహారం తీసుకొని వాకింగ్, ఎక్సర్‌సైజ్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసిన మందకృష్ణ మాదిగ....





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీ హిల్స్ నివాసంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగను శాలువతో సన్మానించారు. సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశాడని జీవితంలో రేవంత్ రెడ్డి మరువలేమని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగ ద్వారా రిజర్వేషన్ కోసం పోరాటం చేశారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చాలా సంతోష%శీ%. అన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా గొప్ప పరిణామం పేర్కొన్నారు..

## శ్రీశైలం దేవస్థానంలో యోగాంధ్ర.. ఏర్పాట్లు పరిశీలించిన ఈవో



సత్యమేవ జయతే – శ్రీశైలం శ్రీశైలం : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఎదుట గంగాధర మండపం వద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహించనున్నారు. గంగాధర మండపం వద్ద ఉదయం 7 గంటలకు కార్యక్రమాలు జరుగుతాయి. యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 31న శ్రీశైలంలో యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి 24వ తేదీ నుంచి దేవస్థానం యోగా శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నది. ఈవో శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి గంగాధర మండప ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ నెల 31–జూన్ 21న తేదీన తలపెట్టిన యోగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాలకు పలు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ దైనందిత జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆయా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగా కార్యక్రమాలను దేవస్థానంలో చేపట్టడం జరుగుతోందన్నారు. యోగా నిర్వహణ కార్యక్రమం కోసం గంగాధరమండపం వద్ద విశాలమైన వేదికను ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీబాలకృష్ణను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా యోగా నిర్వహించే ప్రదేశంలో బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. యోగా ప్రచారంలో భాగంగా ఎయిర్ బెలూన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహణకు గాను పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సహాయ కార్యనిర్వహణాధికారి మల్లికార్జునరెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి మల్లికార్జునరెడ్డి, ఇన్‌చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పీ చంద్రశేఖరశాస్త్రి, చంద్రశేఖరశాస్త్రి, పీవీ సుబ్బారెడ్డి, భద్రతా విభాగం పర్యవేక్షకులు మల్లికార్జున, ఉద్యానవనాధికారి లోకేశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జొన్న పంట డబ్బులు వెంటనే చెల్లించాలి : బీఆర్ఎస్ నాయకులు



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మండలంలోని రైతులు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన జొన్న పంట డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం తో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, మాజీ నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న అన్నారు. ఆదివారం బజార్ హత్నూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నెల రోజులు అయినా ఇప్పటి వరకు జొన్న పంట డబ్బులు ఖాతాల్లో జామ కాక పోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే వానకాలం సీజన్ మొదలవ్వడంతో పండించిన పంట డబ్బులతో అయినా గింజలు, మందులు కొందాం అంటే జొన్న పంట డబ్బులు రాకపోవడంతో నానా తిప్పలు అవుతుందని వారు పేర్కొన్నారు.ఒక పక్క కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పైసలు ఇవ్వకుండా రైతులకు ఎగనామం పెడుతూ ఇప్పుడు పండించిన పంటలకు ఇవ్వకపోవడంతో శోచనీయమన్నారు.
చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మళ్లీ బాకీలు చేసి గింజలు కొనుక్కునే పరిస్థితి తెచ్చిందన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకోని జొన్న పంట డబ్బులు జామ అయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అందె ప్రకాష్, జనార్దన్, నగేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా పాత మిత్రులు.. 70 వేల ఆర్థికసాయం



సత్యమేవ జయతే – శామీర్‌పేటశామీర్‌పేట : చిన్నతనంలో కలిసి చదువుకున్న తమ స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులంతా అండగా నిలిచారు. అనారోగ్యంతో స్నేహితుడు మరణించడంతో కష్టాల్లో మునిగిపోయిన కుటుంబానికి అర్థిక సాయం అందించారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిపాల్ రెడ్డి 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్నాడు. అయితే ఇటీవల మహిపాల్ రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. రూ.70వేలు జమ చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చినా తాము ఉన్నామనే భరోసా కల్పించారు.

## ఎడిటోరియల్

# విద్యార్థుల వీసాల విలాపం

అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు.అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు (%ఎఅయిం ర్‌బఎవత్‌ం%) అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. భారత్ నుంచి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళ్తున్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికాకే వెళ్తున్నారు. మన విద్యార్థులు చదువుకోసం ప్రతి ఏటా రూ. లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఏటా భారత్ నుంచి వెళ్లే విద్యార్థుల్లో 40 వేల నుంచి 50 వేల మంది తెలుగువారే ఉండేవారు. అయితే అక్రమ వలసదారులను పట్టుకుని తిరిగి పంపించడం ప్రారంభించాక పార్ట్‌టైమ్ చేస్తున్న భారత విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. ఏటా వెళ్లే వారిలో 50% అమెరికా చదువులను వాయిదా వేసుకోవలసి వచ్చింది. గత ఏడాది 2.7 లక్షలకు పైగా భారత విద్యార్థులు అమెరికాలో నమోదయ్యారు.దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల (రూ. 3,73,982 కోట్లు) ఆదాయం సమకూరింది. 202324లో 10 లక్షలకు పైబడిన విదేశీ విద్యార్థుల వల్ల అమెరికాకు దాదాపు 4400 కోట్ల డాలర్ల సంపద సొంతమైంది. 3.78 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. అమెరికా వర్శిటీల్లో చదువుకున్న విదేశీయుల్లో చాలా మంది అక్కడే స్టార్టప్‌లు, ఇతర వ్యాపారాలు నెలకొల్పుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అమెరికాలో చదువుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు మొదటి స్థానంలోను, చైనీయులు రెండో స్థానంలోను ఉన్నారు. 2023 24 సంవత్సరంలో చైనా నుంచి 2 లక్షల 70 వేలమంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయడంపై చైనా స్పందించింది. అంతర్జాతీయ విద్యార్థులతో సహా చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరింది.ఇరుదేశాల మధ్య విద్యాపరమైన విషయాల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూసుకోవాలని సూచించింది. అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పైన, వారి ట్యూషన్ ఫీజుల పైన ఆధారపడిన అమెరికా విశ్వవిద్యాలయాలకు ట్రంప్ సర్కారు విధానాల వల్ల ఆర్థిక కష్టాలు మరింత ఎక్కువ కానున్నాయి. ఇటీవలే హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలపై ట్రంప్ సర్కారు నిషేధం విధించడం లక్షలాది మంది విద్యార్థుల కలలను చెరిపివేస్తోంది. ఇంతేకాకుండా క్లాసులకు గైర్హాజరైతే వీసాలు రద్దంటూ మరో కఠోర నిర్ణయాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో అమెరికాలో సగటు భారతీయ విద్యార్థి పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంలో విద్యార్థులు చదువులకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అమెరికా అధ్యక్షుడి సలహా సంఘం మాజీ సభ్యుడైన అజయ్ భుటోరియా తాజా పరిణామాలపై స్పందిస్తూ కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేయడం ముఖ్యంగా భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఎంతో మంది భారతీయ విద్యార్థుల చదువుల కలలను భగ్నం చేస్తుందన్నారు.

# ఉద్యమకారులకేదీ ఊరట?



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా తలపెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమగ్నమైంది. అవతరణ దినం జూన్ 2న వితరణ, ఆదరణల జాబితా రెడీ చేస్తోంది. రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు వగైరా పంపిణీ చేయనుంది. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించిన కవులు, కళాకారులు, ప్రముఖులను గౌరవించుకోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి రూ. ఒక కోటి చొప్పున చెక్కులు, ఫ్యూచర్ సిటీలో 300 గజాల వంతున ఇంటి స్థలాల ప్రొసీడింగ్స్ సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అందజేస్తారు. స్వరాష్ట్ర సాధన పోరాటాల్లో కేసులు, జైలు పాలైన తెలంగాణ ఉద్యమకారులకు అదే 'చెయ్యి' తో నివేశనా స్థలాల పంపిణీ ప్రారంభించి అవతరణ దినోత్సవాన్ని సార్థకం చేయాలి రేవంతన్నా. డజను వందల మంది ప్రాణత్యాగం.. వేలాది మంది జైలు జీవితం.. వర్ణనకు అందని వెతల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జూన్ 2. ఆ రోజటి వితరణ, ఆదరణ జాబితాలో స్వరాష్ట్ర ఉద్యమకారులకు ప్రోత్సాహకాల అంశం జాడ ఉండాలి.
వారికి ఊరట, ఉపశమనం, గౌరవం, గుర్తింపు దక్కాలి. కెసిఆర్ చేయలేనివి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సర్కారు చేయాలి. ఎలాగూ డబ్బులతో ముడిపడినవి అంటేనే విసుక్కుంటున్న ప్రజాప్రభుత్వం కనీసం ఆర్థికేతర ప్రయోజనాలైనా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమ కాలం ఆసాంతం అలుపెరుగని రిపోర్టింగ్ చేసిన తెలంగాణ పాత్రికేయులు అందరికీ బేషరతుగా ఒనగూర్చాలి. మచ్చుకు సిహెచ్ వెంకట నర్సింగారావు, గాడిచెర్ల దేవయ్య ముదిరాజ్, ఉల్లి యాది మల్లేశ్ యాదవ్%ొ% నాటి ఉమ్మడి కరీంనగర్, నేటి రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన టి(బి)ఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు. తెలంగాణ సాధన సమరాంగణాన 2009లో ఉద్యమ కేసులతో వాళ్ళు జైలు జీవితం గడిపారు. వారిలాగే రాష్ట్రం నలుమూలలా వేలాది మంది తమ వ్యక్తిగత జీవితాల్లోని ప్రైమ్‌టైమ్‌ను తెలంగాణ కోసం పణంగా పెట్టారు. బిఆర్ఎస్ అనే కాదు కాంగ్రెస్, బిజెపి సహా అన్ని రాజకీయ పక్షాలు, సంస్థల వారూ తెలంగాణ స్వాతంత్ర్యం కోసం ఫీల్డులో పోరాడారు.తన పార్టీ వారికీ మేలు జరిగేలా, తన పర భేదం లేకుండా మొత్తంగా తెలంగాణ ఉద్యమకారులు అందరినీ అధికారికంగా గుర్తించి ఆదరించడానికి సరాసరి రెండు పర్యాయాల పాలనా కాలం కెసిఆర్ ప్రభుత్వానికి సరిపోలేదు. మరుగున పడిన తెలంగాణ ఉద్యమకారుల (%ఉవశ్రీఖఅస్త్రుఉఖ ఖవ్‌ఆజఆర్‌ం%) నివేశనా స్థలాల ఫైలునూ వెంటనే ముందర వేసుకోవాలి. కేసులై జైలు కెళ్ళిన తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు ఒకే చోట ఫోర్త్ సిటీలో ప్లాట్లు ఇవ్వాలి. ఉద్యమ సారథిగా తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ చేయలేకపోయిన మేలు చేసి చూపించాలి. జూన్ 2 జాబితాలో ఈ అంశాన్ని సత్వరం చేర్చాలి. ఆ రోజు నిర్దిష్ట కాలావధితో ఓ విధాన ప్రకటన చేసి, అవతరణ వేడుకలను సుసంపన్నం చేయాలి. ఎన్నెన్నో ఉద్వేగాల జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం.తెలంగాణ రాష్ట్రం అయ్యాక మొదటిసారి ఏలుబడిలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇది రెండో అవతరణ దినం. ఫస్ట్ టైం అధికారంలోకి వచ్చాక జూన్ 2 కేవలం ఆరు నెలల్లో తలుపు తట్టింది. అప్పటికి సెట్ రైట్ అవ్వాల్సినవి ఉండేవి. అందువల్ల ఆయా వర్గాలవారు అర్థం చేసుకున్నారు. అలాంటి వాళ్ళలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఉన్నారు. సమైక్య పాలనలో ఎందరో ఒకటికిమించి అనేక కేసుల్లో నిందితులుగా పోలీసు రికార్డుల్లోకి ఎక్కారు. అరెస్టు, జైలూ తప్పని తెలంగాణ వాదులు చాలా మందే. ఒక లెక్క ప్రకారం చూస్తే 2009 డిసెంబర్ 9 నుంచి 2014 జూన్ 2 వరకు (రాష్ట్రం ఏర్పడే వరకు) 2254 కేసులు రిజిస్టర్ అయినట్టు అంచనా. ఆ కేసుల్లో ఉన్న వాళ్ళలో ప్రొఫెషనల్స్‌గా పొలిటీషియన్లతో పాటు, విద్యార్థి, నిరుద్యోగ వివిధ రంగాల సాధారణ పౌరులూ రకరకాల కష్టాలు ఎదుర్కొన్నారు. అప్పటి కేసుల వ్యతిరేక ప్రభావం వ్యక్తిగత జీవితాలపై తీవ్రంగా ప్రసరించింది. పాసుపోర్టు వంటివి సమయానికి అందక చెప్పుకోలేని బాధలు చవిచూశారు.
అమరులైన వారి 1200 కుటుంబాలు సహా కేసులు, రిమాండ్ అయిన వారి కుటుంబాలూ ఎన్నో వేదనలుపడ్డాయి. అలాంటి వారి కష్టంతో సొంత రాష్ట్రం కల 2014 జూన్ 2న ఎట్టకేలకు నెరవేరింది. ముఖ్యంగా ప్రత్యక్ష ఉద్యమంలో అవిశ్రాంతంగా భాగమైన లెక్కకు అందని పౌరుల్లో జైలు జీవితం గడిపిన వేలాది మంది తమ స్వేదం, త్యాగం వృథా కాలేదని గర్వంగా ఫీలయ్యారు. ప్రధానంగా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా అధికారిక గుర్తింపు కోరుకున్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ ఛాంపియన్ కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేయలేనివి ప్రస్తుత సిఎం చేయగలరని చాలా మందిలో నమ్మకం. రేవంత్ రెడ్డి కూడా తమ ప్రజాపాలనలో తన సక్సెస్ సీక్రెట్ అదే కాబోతుందని కడపటి ఎన్నికలకు ముందు నొక్కి చెప్పారు.

ఉద్యమ సారథే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయినందున ఉద్యమ భాగస్వాములు అందరికీ మేలు జరుగుతుందని అప్పట్లో ఆశించారు. అయితే 2250 కేసుల వరకు ఉపసంహారణో, వీగిపోవడమో మాత్రం జరిగి ఉంటుంది. అమరులైన కుటుంబాల్లో చిట్టచివరి బాధితులనే గుర్తించలేదనే అపప్రద గత పాలకులు మూటగట్టుకున్నారు. కేసులతో జైలుకెళ్లిన ఉద్యమకారులను ఏదో విధంగా ఆదరించేంతటి పుష్కలమైన సమయం రెండు టర్మ్‌ల్లో కావాల్సినంత ఉండింది. కనీసం ఆర్థికేతర ప్రయోజనాలైనా చేకూర్చలేదు. రేవంత్ రెడ్డి పట్టుకున్న అనేక పాయింట్లలో ఇదొకటి. ఉద్యమకారులకు నివేశనా స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన తొలినాళ్ళలో కేసుల సమాచారం, జైలుకు వెళ్లిన ఉద్యమకారుల వివరాలు సేకరించారు.
లాభితులు కాబోయే వారిలో అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగ యువత తదితరులు ఉంటారు. నిధులతో ముడిపడిన ఇతరత్రా మేళ్ళ మాటెలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి మానస పుత్రిక ప్రతిపాదిత ఆ ఫోర్త్ సిటీలోనైనా రాష్ట్ర వ్యాప్త ఉద్యమకారులు అందరికీ ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన విధాన ప్రకటనతో దీనిపై కార్యాచరణ వెల్లడించాలి. తద్వారా పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందాలి. కెసిఆర్ ఈర్ష్య పడేలా వివిధ వర్గాల వారి కృతజ్ఞతలు ఆస్వాదించాలి. అదే సమయంలో మలిదశ ఉద్యమాన (2001-2014) రిపోర్టింగ్ చేసిన తెలంగాణ పాత్రికేయులు అందరికీ పనిలో పనిగా ఔదార్యంతో అక్కడే ప్లాట్లు ఇవ్వాలి. అందరిలా జర్నలిస్టులను కూరలో కరివేపాకుగా పరిగణించే పాలకులం తాము కాదని రూఢీ చేయాలి.

# విచారణ వేళ.. విలీనం గోల!

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూసి పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'హమ్మయ్య బతికిపోయాను' అని కచ్చితంగా అనుకుంటూ ఉంటారు. ఈ వారంలో మూడు రోజులపాటు జరిగిన ఆయన పార్టీ మహానాడులో చంద్రబాబు నాయుడు తన ఏకైక కుమారుడు లోకేష్‌ను దాదాపుగా తన వారసుడిగా ప్రకటించినంత పనిచేశారు. ఎప్పుడో ఒకప్పుడు లోకేష్‌కు పార్టీ పగ్గాలు అప్పగిస్తారన్న ప్రచారం కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ మూడు రోజుల మహానాడులో అప్పుడెప్పుడో 1996లో మరణించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు ఆత్మ చేత కూడా లోకేష్ కు ఆశీర్వాదాలు ఇప్పించారు. ఇది చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు సామాజిక మాధ్యమాల్లో నవ్వులపాలు కావడానికి ఉపయోగపడిందే తప్ప పెద్దగా ప్రయోజనం లేకపోయింది. 1996లో తన మరణానికి కొన్ని గంటల ముందు మాట్లాడిన పత్రిక గోష్ఠిలో కూడా ఎన్‌టి రామారావు చంద్రబాబు నాయుడుని ఎంత తీవ్రంగా ద్వేషించారో పత్రికల వాళ్లంతా చూసారు. అలాంటి ఎన్‌టి రామారావు మాట్లాడినట్టుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఒక వీడియోను సృష్టించి అందులో చంద్రబాబు నాయుడు పరిపాలనను, లోకేష్ సామర్థ్యాన్ని ఎన్‌టిఆర్ గొంతుతో ప్రశంసింపజేసి తండ్రీకొడుకులు నవ్వులపాలయ్యారు. ఎన్‌టి రామారావు బొమ్మతో ప్రజలలోఓట్లు సాధించుకోవడానికి ఆయన నామస్మరణ చేస్తున్నారే తప్ప ప్రస్తుతం చంద్రబాబు నాయకత్వం వహిస్తున్న పార్టీ అసలు తెలుగుదేశం పార్టీ కాదు. ఎందుకంటే ఎన్‌టి రామారావు మరణంతోటే తెలుగుదేశం పార్టీ అనేది అంతరించిపోయింది. ఆయన మరణానంతరం ఆయన కుమారుడు హరికృష్ణ ప్రారంభించిన అన్న తెలుగుదేశం పార్టీ, ఆయన భార్య లక్ష్మీపార్వతి కొనసాగించిన ఎన్‌టిఆర్ టిడిపి ఎంత ఘోరంగా విఫలమయ్యాయో చూసాం. ఎన్‌టి రామారావు పేరు వాడుకుంటున్న చంద్రబాబు నాయుడు పార్టీ ఇతరేతర కారణాలవల్ల, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన చనిపోయిన తర్వాత గెలిచిన మూడు సందర్భాల్లో అంటే 1999, 2014, 2024.. ఈ మూడు సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కారణం ఒంటరిగా కాకుండా రెండు మూడు పార్టీలను కలుపుకుపోవడమే. చంద్రబాబు నాయుడు నాయకత్వం వహిస్తున్న పార్టీకి స్వతంత్ర శక్తి లేదు. మొన్నటి మహానాడులో దేశంలో ఏ పార్టీకీ లేని విధంగా కోటిమంది సభ్యులు తమకు ఉన్నారని చెబుతున్నప్పటికీ పదేపదే 'కూటమిగా మూడు పార్టీలు కొనసాగాల్సిందే, వచ్చే అనేక ఎన్నికల్లో మనందరం కలిసి ఉండాల్సిందే' అంటూ రాగాలు తీశారు. ఏ రాజకీయ పార్టీ అయినా స్వతంత్రంగా ఎదిగి ప్రజల మన్నన పొంది అధికారంలోకి వచ్చి పరిపాలన చేయాలనుకోవాలి కానీ వాళ్లను వీళ్లను కలుపుకుంటే తప్ప గెలవలేమనే అభిప్రాయం పార్టీ శ్రేణులకు, ప్రజలకు కలిగించిన తరువాత ఇక ఆ పార్టీకి
సరే, తెలంగాణలో చేతులెత్తేసి పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయిన పార్టీ గురించి ఇప్పుడు ఇక్కడ మాట్లాడుకోవడం ఎందుకంటే ప్రస్తుతం తెలంగాణలో ఒక ప్రధాన రాజకీయ పక్షంలో జరుగుతున్న వారసత్వ పోరాటం కారణం. అందుకే చంద్రబాబు నాయుడు తెలంగాణ రాజకీయాలు, ఇక్కడ జరుగుతున్న వారసుల కొట్లాటలు చూసి 'హమ్మయ్య, బతికిపోయాను.. నాకు ఒక్కడే కొడుకు, హాయిగా అతనికి పగ్గాలు అప్పచెప్పేయొచ్చు' అని సంతోషపడుతుండవచ్చు. తెలంగాణ విషయానికొస్తే భారత రాష్ట్ర సమితిలో అధినేత చంద్రశేఖరరావు కుమార్తె కవిత చేసిన తిరుగుబాటు నిన్నమొన్నటిదాకా టీ కప్పులో తుపానులా సమసిపోతుందని చాలామంది అనుకున్నారు. కవిత అమెరికానుండి తిరిగివచ్చిన తరువాత ఈ రెండు మూడు రోజుల్లో జరిగిన పరిణామాలవల్ల ఇదంత సులభంగా పరిష్కారమయ్యే సమస్య కాదని అర్థం అయింది.అక్కడ చంద్రబాబు ఆనందపడుతూ ఉంటే, ఇక్కడ చంద్రశేఖరరావు ఆందోళనలో పడ్డారు. దీనంతటికీ పరిష్కారం నిజానికి ఆయన చేతుల్లోనే ఉంది. కొడుకు, కూతురు మధ్య తలెత్తిన నాయకత్వ వివాదాన్ని ఆ పార్టీలో ఆయన తప్ప ఇంకెవరు పరిష్కరించలేరు. కూతురిని పిలిచి కూర్చోబెట్టి మాట్లాడవచ్చు, సముదాయించవచ్చు లేదా కోప్పడి దారికి తెచ్చుకోవచ్చు. కొడుకుకు సంబంధించిన వాళ్లంతా సామాజిక మాధ్యమాల్లో రెచ్చిపోయి చేస్తున్న ప్రచారాల్ని కొడుకుకే చెప్పి ఆపించవచ్చు. రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ మరో శ్రేయోభిలాషి గంద్ర మోహన్ రావు వంటివారిని కెసిఆర్ కవిత దగ్గరికి పంపించడంలోనే దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలనే ఆలోచనలో ఆయన లేరనే అర్థం ఉన్నది. ఎందుకంటే కవిత లేవనెత్తిన అంశాలు ఇటువంటి మధ్యవర్తుల రాయబారంతో పరిష్కారం అయ్యేవి కాదు. అధినేత స్వయంగా పూనుకోవాల్సిందే. కానీ ఆయన ఆ పని చేయడం లేదు. ఈలోగా 'తండ్రికి వారసుడు కొడుకే.. ఆయనే సమర్థుడు' అన్న విధంగా కెటిఆర్ అభిమానగణం చేస్తున్న హడావుడి పార్టీకి మరింత నష్టం చేస్తుందనే ఆందోళన ఆ పార్టీ అభిమానుల్లో వ్యక్తం అవుతున్నది.కవిత మే 2న లేఖ రాసిన తర్వాత అది 20 రోజుల అనంతరం లీక్ కాకుండా ఉంటే ఎలా ఉండేదో తెలియదుగాని, ఆ లీక్ చేసినవాళ్లు ఏ ప్రయోజనం ఆశించినా జరిగింది మాత్రం నష్టమే. లేఖ లీక్‌తో కవిత పూర్తిగా బయటపడ్డారు. చాలామంది ఈ లేఖ తాను రాసింది కాదని కవిత ఖండిస్తారని అనుకున్నారు. అలా జరగకపోగా ఆమె తన లేఖను లీక్ చేసిన దయ్యాల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడితో ఆగకుండా కవిత సింగరేణి కార్మికుల మధ్య పని చేయడం కోసం గతంలోనే పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి పోటీగా సింగరేణి జాగృతి అనే సంస్థను ప్రకటించి దానికి అన్ని డివిజన్ల కో ఆర్డినేటర్లను కూడా నియమించారు. బయటికి ఎన్ని మాట్లాడినా ఇది పార్టీని సవాల్ చేయడమే అవుతుంది. అంతేకాదు, ఆమె శుక్రవారం నాడు రెండు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పర్యటించి అక్కడా ధిక్కారస్వరమే వినిపించారు. 'నేను పార్టీని విడిచిపెట్టలేదు, విడిచిపెట్టను. కెసిఆరే మా నాయకుడు' అని చెబుతూనే కవిత శనివారంనాడు తన నివాసం సమీపంలోనే జాగృతి పేరిట కార్యాలయాన్ని ప్రారంభించుకున్నారు. అంటే ఇక ఆమె పార్టీ అధికారిక కార్యాలయమైన తెలంగాణ భవన్‌కు వెళ్లబోరని సంకేతాలు ఇచ్చినట్టే. లేదా ఆమెను తెలంగాణ భవన్‌కు వెళ్ళకుండా ఆ దయ్యాలు కట్టడి చేసినందునే ఆమె వేరే కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారా?
పార్టీలోని కొంతమంది బిఆర్ఎస్‌ను భారతీయ జనతా పార్టీలో కలిపేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ ప్రతిపాదనను తాను వ్యతిరేకిస్తున్నానని కవిత ప్రతిచోటా నొక్కి చెబుతున్నారు. తాను జైలులో ఉండగానే బిఆర్ఎస్-బిజెపి విలీనం ప్రతిపాదనను తనవద్దకు తీసుకువచ్చారని, తాను దాన్ని నిరాకరించారని అంటున్నారు. ఒకవేళ చంద్రశేఖరరావు సీరియస్‌గా తను పార్టీ నడపలేనని అనుకుని బిజెపిలోనో, ఇంకో పార్టీలోనో విలీనం చేయాలనుకుంటే కవిత వద్దంటే ఆగుతుందా? భారతీయ జనతా పార్టీ మీద కవితకు కోపం, వ్యతిరేకత ఉండడం సహజం. కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డియే కనుసన్నలలో నడిచే కేంద్ర దర్యాప్తు సంస్థలు తనను మద్యం కుంభకోణంలో నిందితురాలిగా చేర్చి ఆరు మాసాలపాటు జ్యుడీషియల్ రిమాండ్ కు వెళ్లేట్టు చేసినందుకు ఆగ్రహం ఉండొచ్చు. అసలు కెసిఆర్ గాని, భారత రాష్ట్ర సమితిలోని ఇతర ఏ నాయకులు గానీ 24 సంవత్సరాలపాటు అస్తిత్వంలో ఉన్నఒక ఉద్యమ సంస్థనుంచి బలమైన రాజకీయపక్షంగా రూపొంది రెండు పర్యాయాలు ప్రజాతీర్పు పొంది అధికారంలో ఉన్న పార్టీని అంత ఆషామాషీగా ఓ జాతీయ పార్టీలో కలిపేసే ఆలోచన చేస్తారా? 2014 ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన రాగానే లేదా పార్లమెంట్లో ఆమోదం పొందగానే టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేసి ఉంటే అది వేరు. అప్పటిదాకా కెసిఆర్ ఆ మాట చెబుతూ వచ్చారు కూడా. కానీ ఆ తరువాత ఆయన ఎప్పుడూ ఇలాంటి ఆలోచన చేసినట్టుగా దాఖలాలు లేవు, అవసరం కూడా రాలేదు. మరి ఎందుకు పదేపదే బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తారనే చర్చ జరుగుతున్నది? అటువంటి అభిప్రాయం కలగడానికి లేదా ఆలోచన రావడానికి ఒక కారణం ఉండొచ్చు. అధికారం కోల్పోయిన తర్వాత కవితతోసహా కొందరు ఆ పార్టీ నాయకులు కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులలో ఇరుక్కోవడమే ఆ కారణం. ఈ కేసులన్నీ నిజమేనా? రుజువు అవుతాయా లేదా? అనేది కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. అధికారంలో ఉన్న రాజకీయ పక్షాలు తమ వైరిపక్షాల మీద ఇప్పటివరకూ పెట్టిన కేసుల పరిస్థితి చూస్తూనే ఉన్నాం.భారత రాష్ట్ర సమితికి సంబంధించి కవిత ఇప్పటికే మద్యం కేసులో కొద్ది మాసాలు జైలుకు వెళ్లి ఉన్నారు. కెటి రామారావు మీద రాష్ట్ర ప్రభుత్వంలోని అవినీతి నిరోధక శాఖ చేస్తున్న దర్యాప్తు, దానితోపాటు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా అదే కేసులో తాను చేరడం, సాక్షాత్తూ పార్టీ అధినేత చంద్రశేఖరరావుకు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నుండి పిలుపు రావడం.. ఇవన్నీ చికాకు పరచి రక్షణకోసం పార్టీని బిజెపిలో కలపాలని ఆలోచన చేస్తున్నారా అన్న చర్చ జోరుగా సాగుతున్నది.

# ఫైనల్‌కు పంజాబ్.. ముంబైపై కింగ్స్ ఉత్కంఠ











అహ్మదాబాద్: ఐపీఎల్-18 సీజన్ ఆసాంతం అద్భుతంగా రాణిస్తున్న పంజాబ్ కింగ్స్ తొలి క్వాలిఫయర్‌లో ఓడినా రెండో క్వాలిఫయర్‌లో అదరగొట్టింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ముంబై నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు.. 19 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి ఛేదించింది. శ్రేయాస్ అయ్యర్ (41 బంతుల్లో 87లి, 5 ఫోర్లు, 8 సిక్సర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు నెహాల్ వధెర (48), జోష్ ఇంగ్లిస్ (38) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. వరుణుడి ఆటంకంతో రెండు గంటల పాటు ఆలస్యంగా మొదలైన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు చేసి ప్రత్యర్థి ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ముంబై జట్టులోని హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మ (29 బంతుల్లో 44, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చి మెరుపులు మెరిపించాడు. సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 44, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మరోసారి రెచ్చిపోగా జానీ బెయిర్ స్టో (24 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్సులు), నమన్ ధీర్ (18 బంతుల్లో 37, 7 ఫోర్లు) దూకుడుగా ఆడారు. ఈ విజయంతో పంజాబ్ మంగళవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకోనుంది.టాస్ గెలిచిన పంజాబ్ సారథి శ్రేయాస్ అయ్యర్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆరంభంలో పంజాబ్ బౌలర్లు అతడి నమ్మకాన్ని నిలబెట్టినా తర్వాత గతి తప్పారు. గత మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించిన రోహిత్ శర్మ (8).. పంజాబ్‌తో కీలకపోరులో తేలిపోయాడు. స్టోయినిస్ వేసిన మూడో ఓవర్‌లో అతడు.. విజయ్‌కుమార్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. సాధారణంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో నాలుగో స్థానంలో వచ్చే తిలక్‌ను ముంబై.. వ్యూహం మార్చి ముందుగా పంపించింది. జట్టు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తిలక్ వమ్ముచేయలేదు. ఓపెనర్ బెయిర్ స్టోతో కలిసి ముంబై స్కోరుబోర్డును ఉరకలెత్తించాడు. ఎదుర్కొన్న రెండో బంతినే సిక్సర్‌గా మలిచాడు. అర్ష్‌దీప్ వేసిన మరుసటి ఓవర్‌లో బెయిర్ స్టో రెండు బౌండరీలు రాబట్టాడు. అజ్మతుల్లా ఐదో ఓవర్లో అతడు.. 4, 6తో రెచ్చిపోవడంతో పవర్ ప్లే ముగిసేసరికి ముంబై 65/1గా నిలిచింది. కానీ ఆ తర్వాతి ఓవర్‌లోనే విజయ్‌కుమార్.. బెయిర్ స్టోను ఔట్ చేయడంతో ముంబై రెండో వికెట్ కోల్పోయింది. దీంతో తిలక్‌కు సూర్య జతకలవడంతో ముంబై స్కోరుబోర్డు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ పంజాబ్ బౌలర్లను ఉతికారేస్తూ ఒక్కో ఓవర్‌కు 10 పరుగులు తగ్గకుండా దండుకున్నారు. ఈ జోడీ దూకుడుగా ఆడి 42 బంతుల్లోనే 72 పరుగులు జతచేయడం విశేషం. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని చాహల్ విడదీశాడు. అతడు వేసిన 14వ ఓవర్లో సూర్య.. 4, 6 బాదినా ఐదో బంతికి వధెరకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత రెండు బంతుల వ్యవధిలోనే తిలక్.. జెమీసన్ బౌలింగ్‌లో ప్రియాన్ష్‌కు క్యాచ్ ఇవ్వడంతో ముంబై నాలుగో వికెట్ కోల్పోయింది. ముంబై సారథి హార్దిక్ (15) నిరాశపరిచినా ఆఖర్లో నమన్ బౌండరీలతో రెచ్చిపోయాడు.భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పంజాబ్.. బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ప్రభ్‌సిమ్రన్ (6) వికెట్ కోల్పోయినా మరో ఓపెనర్ ప్రియాన్ష్ (20), మూడో స్థానంలో వచ్చిన జోష్ ఇంగ్లిస్ (38) దూకుడుగా ఆడటంతో ఛేదనను రసవత్తరంగా మార్చేశారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 18 బంతుల్లోనే 42 రన్స్ జోడించారు. కానీ రెండు ఓవర్ల వ్యవధిలో కింగ్స్ ఈ ఇద్దరి వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే కెప్టెన్ శ్రేయాస్, నెహాల్ వధెర ధాటిగా ఆడి కింగ్స్‌ను మళ్లీ గెలుపు రేసులోకి తెచ్చారు. టాప్లీ వేసిన 13వ ఓవర్లో శ్రేయాస్ హ్యాట్రిక్ సిక్సర్లతో రెచ్చిపోతే బౌల్ట్ ఓవర్లో వధెర రెండు బౌండరీలు బాదాడు. కానీ నెహాల్, శశాంక్ (2) వెంటవెంటనే నిష్క్రమించినా అయ్యర్ ధాటిగా ఆడి లాంఛనాన్ని పూర్తిచేశాడు.